17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,22 డిశంబర్ 2023

సంక్షేమం గురించి చంద్రబాబు మాట్లాడే నైతికత లేదు - జమ్ములమడక

కాకినాడ, మేజర్ న్యూస్ : సంక్షేమం గురించి చంద్రబాబు మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు గా ఉందని, సంక్షేమం గురించి మాట్లాడే నైతికత చంద్రబాబుకు లేదని సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డైరెక్టర్, ఉభయ గోదావరి జిల్లాల వైసీపీ మహిళా విభాగం జోనల్ ఇంచార్జ్ జమ్ములమడక నాగమణి విమర్శించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ ఏపీ రాజకీయాలకు చంద్రబాబు అనర్హుడని, ఆయనకు పరిపాలన దక్షత లేదని 2019లో చంద్రబాబుకు ప్రజలు బుద్ధి చెప్పారని, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తామని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తరువాత వారికి పదివేల రూపాయలు, పసుపు కుంకుమ అంటూ నాలుగు దఫాలుగా ఇచ్చిన వైనం ప్రజలు మర్చిపోలేదని, ఈలాంటివాడు ప్రతీ ఇంటికీ ఎంతమంది పిల్లలు వుంటే వారందరికీ పదిహేను వేలు ఇస్తానంటం ప్రజలను మభ్య పెట్టేందుకేనని అన్నారు. ఎల్లో మీడియాను అడ్డం పెట్టుకొని సీఎం జగన్ ప్రభుత్వంపై విషపు రాతలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-19 చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏమి సంక్షేమం అందించారో చెప్పాలని డిమాండ్ చేశారు. బాబు వస్తే జాబు వస్తుందనే మురిగిపోయిన సిద్ధాంతాలతో పాలనందించాడని, సీఎం జగన్ పాలన చూసి చంద్రబాబుకు ఈర్ష్య పుట్టిందన్నారు. పేద ప్రజలకు లబ్ది చేకూరితే చంద్రబాబు తట్టుకోలేని వ్యక్తి అని ఎద్దేవా చేశారు.

కోట్లాది మంది జనం మెచ్చిన జననేత

- లక్షలాది మంది మనసులు గెలిచిన సిసలైన హృదయ విజేత
- రాజమండ్రి రూరల్ వైసీపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో ఘనంగా సీఎం జగన్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్

రాజమహేంద్రవరం రూరల్, మేజర్న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా మరో పది కాలాల పాటు జగన్మోహన్ రెడ్డే కావాలని రాష్ట్ర ప్రజలంతా ముక్త కంఠంతో కోరుకుంటున్నారనిరాష్ట్ర పచ్చదనం మరియు సుందరీకరణ కార్పొరేషన్ చైర్మన్ రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ తెలిపారు. గురువారం రాజమండ్రి రూరల్ వైసీపీ పార్టీ ప్రధాన కార్యాలయంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి రూరల్ వార్డుల అధ్యక్షులు మింది నాగేంద్ర, తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి జేసిఎస్ ఇంచార్జ్ రాజమౌళి, రాజమండ్రి రూరల్ జెసిఎస్ ఇంచార్జ్, తూర్పుగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాటికొండ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో సంయుక్తంగా కేక్‌కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు.-సీఎం సార్ హ్యాపీ బర్త్ డే అంటూ శుభాకాంక్షలు తెలిపారు. చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ కార్మికులకు 1000 చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. చిరు వ్యాపారులకు తోపుడుబండ్లను అందజేశారు.ఈసందర్భంగా చందననాగేశ్వర్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉన్నంత కాలం 'సంక్షేమం, అభివృద్ధి' పరుగులు పెడతాయని సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల కష్టాలను, కన్నీళ్ళను తుడిచారని..అన్ని వర్గాల ప్రజలను సమ దృష్టితో చూశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తూ నవ శకానికి నాంది పలికిన మహా నేత, ప్రజా నేత జగనన్న పాలనను ప్రజలంతా స్వాగతించారని తెలిపారు. కానీ జగనన్న పేదల సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలు అందించేందుకు ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ, వార్డు వాలంటీర్ వ్యవస్థల వల్ల ఎంతో సులభతరంగా ప్రభుత్వ సేవలు పొందగలుగుతున్నారన్నారు.జగనన్న విద్యకు, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారని, ఆరోగ్యశ్రీని మరింతమెరుగైనరీతిలోఅమలుచేస్తూ ఇంటికే వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. అన్ని రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు కేవలం జగనన్న పాలన వల్లే సాధ్యమైందన్నారు. ఒక చక్కని ప్రణాళికతో అన్ని వర్గాలకూపారదర్శకంగాసంక్షేమఫలాలు అందుతున్నాయంటే సీఎంజగనన్న ఆలోచనా విధానమే కారణమన్నారు.. అనేక సంక్షేమ పథకాల ద్వారా ఆర్థిక సహాయాన్ని నేరుగా మహిళల బ్యాంకు ఖాతాలకు జమచేస్తున్నారని చెప్పారు. రానున్న ఎన్నికలలోరాజమండ్రి రూరల్ నియోజకవర్గాలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించి జగనన్నకు గిఫ్ట్‌గా ఇవ్వడానికి పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.జగనన్న మరోసారి సీఎం అయ్యేటందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పది కాలాల పాటు జగనన్న సీఎంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి దిశగా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

రౌతుకు రుడా చైర్మన్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే, తిరుమల, తిరుపతి దేవస్థానం బోర్డు మాజీ సభ్యులు అయిన రౌతు సూర్యప్రకాశరావుకు మళ్ళీ సముచిత స్థానం లభించింది. రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (రుడా చైర్మన్‌గా అవకాశం దక్కింది. ఇప్పటివరకూ రుడా చైర్మన్‌గా విధులు నిర్వహించిన మేడపాటి షర్మిలారెడ్డి పదవీకాలం పూర్తికావడంతో రెండు నెలలుగా ఖాళీగా ఉన్నఈపోస్టును రౌతు సూర్య ప్రకాశరావుతో భర్తీచేశారు. రౌతుకు రుడా చైర్పర్సన్ పోస్టు వచ్చిందన్న ఆనందంలో రౌతు సేన సంబరాలు మొదలుపెట్టారు. రౌతుకు రాజకీయ భవిష్యత్ లేదు అన్న రౌతు వ్యతిరేక వర్గాల అంచనాలను తలకిందులు చేస్తూ ఎంపీ భరత్ చక్రంతిప్పడంతో రౌతుకు ఈ అవకాశం వచ్చిందని ఇటు రౌతు సేనతో పాటు ఎంపీ వర్గీయులు కూడా భావిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తంచేస్తున్నారు. వాస్తవానికి రౌతు సూర్యప్రకాశరావుకు గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తరువాత రుడా చైర్మన్ పోస్టు దక్కాల్సి ఉంది. అయితే అప్పట్లో కొందరు నాయకులు రౌతుకు వ్యతిరేకంగా ఉండటం, అదే సమయంలోమహిళకుఅవకాశం ఇవ్వాలనే ఉద్దేశ్యంతోనే షర్మిలా రెడ్డికి అప్పట్లో పూర్తిస్థాయి కేడర్ లేకపోయినప్పటికీ రుడా చైర్మన్ పదవిని కట్టబెట్టారు. అయితే రుడా ఏర్పడిన తరువాత తొలి చైర్పర్సన్ షర్మిలారెడ్డికి అవకాశం దక్కినప్పటికీ ఆమె హయాంలోనే రుడాలో అనేక అవకతవకలు,అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ ఆరోపణలు వెల్లువెత్తడం, కొన్ని లేఅవుట్లో అవి వెలుగుచూడటంతో ఆమెకి రెండోసారి అవకాశం దక్కలేని కొందరు వైకాపా నాయకులే బహిరంగంగానే చెబుతున్నారు. అయితే రాష్ట్రంలో పదవీ విరమణ పూర్తయిన పలు కార్పొరేషన్ల చైర్మన్లను యధావిధిగా తమ పదవులను కొనసాగించారు. అదే వరవడిలో రుడా చైర్మన్ గా రెండోసారి కూడా షర్మిలకు అవకాశం తక్కుతుందని మేడపాటి వర్గీయులు ఆశాభావం వ్యక్తంచేసారు. రెడ్డి సామాజికవర్గంలో ఉన్న వై.వి.సుబ్బారెడ్డి, విజయసాయిరెడ్డి వంటిఅధిష్టానపెద్దలతోపాటు కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ఆశీస్సులు కూడా మెండుగా ఉన్న షర్మిలారెడ్డికే రెండోసారి కూడా రుడా చైర్మన్ పోస్టు దక్కుతుందని వైకాపా శ్రేణులు కూడా ఇప్పటివరకూ ధీమావ్యక్తంచేస్తున్నారు. అయితే దీనికి భిన్నంగా రౌతు సూర్యప్రకాశరావుకు రుడా చైర్మన్ దక్కింది. ఒకప్పుడు రాజమండ్రి అర్బన్ నియోజకవర్గ ప్రజలకుమాత్రమేసుపరిచితులైన రౌతుసూర్య ప్రకాశరావుకి ఇక నుండి తూర్పుగోదావరి జిల్లాలోని రాజమండ్రి పార్లమెంటరీ నియోజక వర్గంలో గల రాజమండ్రి అర్బన్, రూరల్, అనపర్తి, రాజానగరం నియోజక వర్గాలతో పాటు కొవ్వూరు, నిడదలవోలు, గోపాలపురం నియోజకవర్గాల ప్రాంతాల్లో కూడారుడా విస్తరించడంతో ఇక రౌతు సూర్యప్రకాశరావు పలుకుబడి, రాజకీయ ఏలుబడి కూడా జిల్లా అంతా విస్తరించే అవకాసం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

కానూరు సచివాలయం రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కానూరు గ్రామంలో రూ.23.94 లక్షల వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్ర భవనాన్ని డిసెంబర్ 21వ తేదీ గురువారం నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ప్రారంభించారు అనంతరం కానూరు గ్రామంలో రూ.43.60 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పాటు పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజన కిచ్చు, రాష్ట్ర డైరెక్టర్ వైసిపి మండల పార్టీ అధ్యక్షులు వీరమల్లు సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, కానూరు సొసైటీ చైర్మన్ కరుటూరు ఉదయభాస్కరరావు , వైఎస్ఆర్సీపీ మండల, కానూరు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారం గ్రామ నాయకులు నాయకులు కార్యకర్తలు, మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఈ నెల 23న 2022-23 ముగింపు కార్యక్రమం

కొవ్వూరు, మేజర్ న్యూస్ : డా.వై.యస్.ఆర్.హెచ్.యు - ఉద్యాన పరిశోధన స్థానం, కొవ్వూరు నందు డా.వై.యస్.ఆర్.హెచ్.యు. అరటి సంవత్సరం 2022-23 ముగింపు కార్యక్రమం ఈనెల 23, శనివారం ఉదయం 10 గంటలకు అరటి పరిశోధనా కేంద్రం లో జరగనున్నదని ప్రధాన శాస్త్రవేత్త డా. బి. రామానందం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి , హోం శాఖ మంత్రి డా.తానేటి వనిత, జిల్లా ఇన్ చార్జ్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, ఉప కులపతి డా.వై.యస్. ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయం డా.టి. జానకిరామ్, జిల్లా కలెక్టర్ డా. కే.మాధవీలత, పార్లమెంట్ సభ్యులు మార్గాని భారత్ రామ్, శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు మరియు ప్రజా ప్రతినిధులు, విశ్వ విద్యాలయం పాలక మండలి సభ్యులు మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనుచున్నారు.ఈ సందర్భంగా క్షేత్ర సందర్శన మరియు ఉద్యాన ప్రదర్శన ఏర్పాటు చేయడమైనది. ఈ ఉద్యానవన పరిశో ధనా స్థానం పరిశోధనా ప్రగతిని మరియు 2022-23 చేపట్టిన కార్యక్రమాలు వివరించడం జరుగుతుందని ప్రధాన శాస్త్రవేత్త డా.బి. రామానందం ఆ ప్రకటనలో తెలియచేశారు. ఈ అవకాశాన్ని రైతు సాధరులు ఈనెల23వ తేదీ శనివారం పెద్ద సంఖ్యలో పాల్గొని సద్వినియోగించుకోవాలని,పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు కోరడమైనది.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు..

గోకవరం, మేజర్ న్యూస్ : ఇవాంజెలి హెల్పింగ్ హ్యాండ్ జోహాని హాలో నేన్ ఆధ్వర్యంలో గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. క్రిస్మస్ పురస్కరించుకొని దేవుని యొక్క జన్మను గురించి దైవజనులు చక్కగా బోధించారు. చక్కగా పిల్లలతో కంఠస్థ దేవుని వాక్యాలు చెప్పించారు. అనంతరం చిన్న పిల్లలచే చక్కని దేవుని పాటలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవ సోదరీ సోదరీమణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఓటు'పై మహిళా చైతన్యం

- రంగవల్లులతో అలరించిన మహిళా లోకం
- గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం
- పాల్గొన్న జేసీ, ఈఆర్వో, డిఆర్వో, అధికారులు

కాకినాడ, మేజర్ న్యూస్ : రంగవల్లులతో మహిళలు 'ఓటు' విలువను తెలియజెప్పారు.అందమైనరంగురంగులముగ్గులనువేసి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రాధాన్యతను అందరికీ అర్థమయ్యేలా వివరించారు. ఇళ్ళ ముందువేసే ఆకర్షణీయమైన ముగ్గులకే పరిమితం కాకుండా సమాజంలో చైతన్యాన్ని కలిగించేలా ఓటు వేయాల్సిన అవసరాన్ని, ఆవశ్యకతను ముగ్గులు ద్వారా తెలియజెప్పి మహిళలు అందరినీ ఆకట్టుకున్నారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిఫేషన్‌లో భాగంగా(స్వీప్) ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, కమిషనర్ నాగనరసింహారావు ఆధ్వర్యంలో స్థానిక ఆనందభారతి గ్రౌండ్స్‌లోముగ్గులపోటీలు నిర్వహించారు. నగరానికి చెందినమహిళలు, స్వయంసహాయక సంఘాలకు చెందిన సభ్యులు ఎంతో ఉత్సాహంగా పోటీలకు హాజరయ్యారు. 180 మందికి పైగాపోటీల్లో పాల్గొని ఓటు గురించి తమ ఆలోచనలకు పదును పెట్టి చక్కని రంగవల్లులు వేశారు.

పాల్గొన్న జేసీ, ఈఆర్వో, అధికారులు : రంగవల్లుల పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ ఇలాక్కియా,ఈఆర్వో,కమిషనర్సి.హెచ్. నాగనర సింహారావు, ఇన్‌చార్జ్ డీఆర్వో శ్రీరమణి, మెప్మా పీడీ ప్రియంవద పరిశీలించారు. న్యాయ నిర్ణేతల సమక్షంలో ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి పట్నాల ఈశ్వరి, పాలెపు మణిగీతిక, చోడిపల్లి స్వర్ణలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. వీరితోపాటు మరో ముగ్గురికి కన్సోలేషన్ బహుమతులు, పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను కూడా అందజేశారు. పెద్ద ఎత్తున హాజరైన మహిళలను అధికారులంతా అభినందించారు. ఈ కార్యక్రమంలో నగరపాలకసంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టీపీఆర్వో మానే కృష్ణమోహన్, మెప్మా సిటీమిషన్‌మేనేజర్ డేగల వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమస్తు.. దీర్ఘాయుష్మాన్‌భవ..

- ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో
- వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు..

వి.ఆర్.పురం,మేజర్న్యూస్:ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిండునూరేళ్లు ఆరోగ్యంగా ప్రజాసేవలో ఉండాలని వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు, ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం వారి స్వగృహంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్ రెడ్డి,51.వపుట్టినరోజు వేడుకలు వై.సి.పి.నాయకులు, కార్యకర్తలు,అభిమానులు,నడుమ ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా 40 ఏళ్ల రాజకీయ అనుభవంలో పేదల కోసం ఈరకంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రిని చూడలేదని ఆయన హర్షధ్వానాల మధ్య సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిని,సంక్షేమ పథకాలను చూసి ప్రక్క రాష్ట్రాలు అమలు చేస్తున్నాయని ఆయనఅన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ముఖ్య మంత్రికి రెండు కళ్ళుగా భావించి ముందుకు వెళ్తున్నారని ఆయన తెలిపారు. విద్యా,వైద్యానికి,రాష్ట్రంలో పెద్దపీట వేశారని,ప్రజలకోసం పరితపించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని,ఆయన చెప్పారు.ఆంధ్ర రాష్ట్ర ప్రజలు జగన్మోహన్ రెడ్డి పాలనలో శుఖశాంతులతో ఆనందంగా ఉన్నారని, రానున్న 2024 ఎన్నికల్లో మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయుట కోసం మనమంతా శక్తివంచన లేకుండా పనిచేయాలని సూచించారు.ఈ పుట్టినరోజువేడుక కార్యక్రమంలో జె.సి.ఎస్.ఇంచార్జీ బొడ్డుసత్య నారాయణ, ఎస్.టి.ఎస్.సి. కమిటీ డివిజన్ నాయకులు చిక్కాల బాలకృష్ణ(బాలు) ఎం.పి.టి.సి, బందం విజయలక్ష్మి, సొసైటీ చైర్మన్ ముత్యాల మురళీ,చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, యూత్ నాయకులు ముత్యాల గౌతమ్, సీనియర్ నాయకులు కాపారపు ఉమామహేశ్వర రావు,మాచర్ల వెంగళ రావు,సీనియర్ నాయకులు మామిడి రాజు, బొర్ర సాయి,మోడెం నరేష్,మడకం కన్నారావు,మెంతుల నాగార్జున, కడుపు సాయి,మడకం ధూలయ్య, కమ్మచిచ్చు వెంకటేశ్వరరావు,తదితరులు హాజరయ్యారు.

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ మీ జీ తెలుగులో..!

రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ : వారం వారం సరికొత్త సినిమాలను అందించే జీతెలుగు ఈ ఆదివారంమరోబ్లాక్బస్టర్ సినిమాతో ప్రేక్షకులను అలరించేందకు సిద్ధమైంది. కామెడీ అండ్ ఎమోషనల్ డ్రామాగా ప్రేక్షకులను మెప్పించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందించనుంది. టాలీవుడ్ స్వీటీ అనుష్క శెట్టి, టాలెంటెడ్ హీరోనవీన్ పొలిశెట్టి నటించిన మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి డిసెంబర్ 24, ఆదివారం సాయంత్రం 6గంటలకు, మీ జీ తెలుగులో..!

మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి కథ లండన్ కు చెందిన మాస్టర్ చెఫ్ అయిన అన్వితా రవళి శెట్టి (అనుష్క శెట్టి పాత్ర) జీవితం చుట్టూ తిరుగుతుంది. పెళ్లి కాకుండానే తల్లి కావాలని నిశ్చయించుకుని, స్టాండప్ కమెడియన్ సిద్ధు పొలిశెట్టి (నవీన్ పోలిశెట్టి) నితనబిడ్డకుతండ్రిగా ఎంచుకుంటుంది. అన్విత ఉద్దేశం తెలియని సిద్ధూ ఆమెతో ప్రేమలో పడతాడు. ఆమె ఉద్దేశాల గురించితెలుసుకునిషాక్ అవుతాడు. సిద్ధూ అన్విత నిర్ణయానికి అంగీకరిస్తాడా? అన్విత ఈ నిర్ణయం తీసుకోవడానికి కారణమేమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియాలంటే సినిమా చూడాల్సిందే. అన్విత ప్రయాణంతప్పకుండా అందరి హృదయాలను హత్తుకుంటుంది.

అనుష్క శెట్టి, నవీన్ పొలిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో మురళీశర్మ, అభినవ్ గోమఠం,నాజర్,సోనియాదీప్తి, జయసుధ, తులసి, మహేష్ఆచంట, భద్రం తదితరులు ఇతరపాత్రల్లో నటించారు. మహేష్ బాబు పి దర్శకత్వం,యూవీ క్రియేషన్స్‌నిర్మాణంలోలో రూపొందిన ఈ సినిమా థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించింది. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానున్న ఈ సినిమాను మీరూ మిస్సవకండి! వరల్డ్టెలివిజన్ప్రీమియర్ను మరింత ఉత్సాహపరిచేవిషయంఏమిటంటే, జీతెలుగులో సినిమా ప్రసారం సమయంలో, ఛానల్ఒక ఆకర్షణీయమైన పోటీని నిర్వహిస్తోంది. సినిమా ప్రసారం అంతటా ప్రేక్షకులు ఐదుప్రశ్నలకు సమాధానం ఇవ్వాల్సి ఉంటుంది.

భిక్షాటన చేసి వినూత్నంగా నిరసన

కొవ్వూరు, మేజర్ న్యూస్ : అంగన్వాడి వర్కర్లు, ఆయాలు గత పది రోజులుగా స్థానిక ఆర్డిఓ కార్యాలయం ఎదురుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం అంగన్వాడీలు పట్టణంలో భిక్షాటన చేసి వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా మాల మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ అంగనవాడి వర్కర్లు చేపట్టే కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి గతంలో పాదయాత్ర నిర్వహించినప్పుడు అంగన్వాడిలకు జీతాలు పెంచుతామని, దీంతోపాటు అనేక ప్రయోజనాలు కలిపిస్తామని హామీలుఇచ్చిన మాట వాస్తవం కాదా అంటూ ప్రశ్నించారు. అంగన్వాడీలు ఆర్డీవో కార్యాలయం, పట్టణంలోని ప్రధాన సెంటర్లో భిక్షాటన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు, అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు మాణిక్యంబ, ఉద్యోగ సంఘ మాజీ అధ్యక్షులు జయరాజు, వివిధ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని పరిపాలించే హక్కు జగన్ మోహన్ రెడ్డికే ఉంది

- వైసీపీ శ్రేణులు

కూనవరం, మేజర్ న్యూస్ : సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు కూనవరం సెంటర్లో ముందుగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి కూనవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జేసిఎస్ మండల ఇన్చార్జి ఆవుల మరియదాసు ఎంపీపీ పాయం రంగమ్మ జడ్పిటిసి గుజ్జా విజయబాబు మాట్లాడుతూ సంక్షేమ సారధి బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి సీఎం జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేదల తలరాత మార్చిన ఘనత జగన్ కే దక్కిందన్నారు వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు సుఖశాంతులతో ఉన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు మానవత్వం ఉన్న నాయకుడిగా ఇప్పటికే ప్రజల మన్ననలు పొందుతున్నారని రాష్ట్రాన్ని పాలించే హక్కు అర్హత ఒక జగన్మోహన్ రెడ్డికే ఉందన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఆలూరి కోటేశ్వరరావు మేరుకులం కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డీకొండ లక్ష్మీప్రసాద్ గంగాధర్ ఎంపిటిసి కొమ్మని అనంతలక్ష్మి సొసైటీ చైర్మన్ నోముల కొండలరావు మాజీ వైస్ ఎంపీపీ గుజ్జబాబు పునుగుపాటి భరతమూర్తి సర్పంచులు సున్నం అభిరామ్ కారం పార్వతి సోందే పాపారావు అరవ దివాకర్ సచివాలయం కన్వీనర్లు ఎస్కే మునాఫ్ కొమ్మని సునీత కొమ్మాని మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు, ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో గల పేద ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించాలనే లక్ష్యంతో గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి లబ్ధిదారులకు ఉచితముగా సచివాలయం-2 లో గురువారం హెల్త్ సెంటర్ నందు 17 కళ్ళజోళ్ళు లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి చేతుల మీదగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో విలేజి హెల్త్ ఆఫీసర్ రాపాకు సౌమ్య, ఏఎన్ఎం అమరావతి, బ్రహ్మానందం, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో పాల్గొన్న అధికారులు

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, చంద్రమాంపల్లి గ్రామంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం పంచాయతీ సర్పంచ్ కురుమెల్ల లోవరాజు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిడిఓ బత్తిన అశోక్‌కుమార్, బిజెపి నాయకులు విత్తనాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 17 పథకాలు ద్వారా లబ్దిదారులకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టడం జరిగిందని, వీటిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శ్రావణి, స్కూల్ ప్రదానొపాధ్యాయురాలు శ్రీవల్లి, వెటర్నరి డాక్టర్ మస్తాన్ బీ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ చంద్రకళ, సెక్రటరీ జ్యోతుల పద్మరాజు వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఇర్రిపాక లోకోటి మట్టి శివలింగాల తయారు చేయుటకు రోజురోజుకీ పెరుగుతున్న మహిళలు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయం వద్ద కోటి మట్టి శివలింగాలతో మహా కుంభాభిషేకం నిర్వహించడానికి జ్యోతుల నెహ్రూ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కోటి మట్టి శివలింగాల తయారీకి అనేక ప్రాంతాల నుంచి మహిళా భక్తులు తరలివస్తు కోటిమట్టి శివలింగాలు తయారీలో పాల్గొంటున్నారు. వీరికి దగ్గరుండి భోజనాల ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జ్యోతుల నెహ్రూ సతీమణి జగ్గంపేట కో-ఆపరేటివ్ రూరల్ బ్యాంక్ మాజీ చైర్మన్ జ్యోతుల మణి, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లామాజీ జిల్లా పరిషత్ చైర్మన్ జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి వచ్చిన మహిళ భక్తులు అందరితో మట్టి శివలింగాలు తయారు చేస్తున్నారు.

విద్యార్థుల్లో ప్రతిభకు సైన్స్ ఫెయిర్ ప్రత్యక్ష నిదర్శనం

- విద్యార్థుల్లో సృజనాత్మకత అభినందనీయం
- ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల సామాజిక దృక్పథంతో ఆవిష్కరణలు
- ఆసక్తిగా సాగుతున్న సైన్స్ ఫెయిర్
- కలెక్టర్ డా.మాధవీలత

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించడానికి వారి ఆలోచనలు సమాజ హితానికి తోడ్పడేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతోదోహదపడుతుందనిజిల్లాకలెక్టర్‌డా. కె.మాధవీలత పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ సత్యసాయి గురుకులంలో రెండవ రోజు నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన జిల్లా కలెక్టరు డా.మాధవీలత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు డా. మాధవీలత మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను వెలికితీసి వారి ప్రతిభకు పదునుపెట్టేందుకు జిల్లా స్థాయి సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగాఉంటుందన్నారు.జిల్లావ్యాప్తంగాఅన్ని యాజమాన్యాలలోని పాఠశాలల సైన్స్, గణిత ఉపాధ్యాయులు విద్యార్థులను

చైతన్యం చేసినూతనప్రాజెక్టులనురూపొందించేవిధంగా ప్రోత్సహించడం మంచి కార్యక్రమంగా పేర్కొన్నారు. జిల్లాలో 19 మండలాల నుండి జిల్లా స్థాయికి ఎంపికైన 57 ప్రాజెక్టులు,అటల్ టింకరింగ్ లాబ్‌ల నుండి 20 ప్రాజెక్టులు ఈ ప్రదర్శనకు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. జిల్లాలో 500 పైగా ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థలు ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నాన్నారు.

ఈ సందర్భగా జిల్లా కలెక్టర్ రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు భాను,ప్రసన్న తయారు చేసిన బయోమెట్రిక్ ఓటింగ్ మెషిన్ ను సమగ్రంగా పరిశీలించారు. ప్రాజెక్టు తయారు చేసిన లక్ష్యం గైడ్ టీచర్ రమ్య సుధను అభినందించారు. జేగురు పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పివివిడి ప్రసాద్ తయారు చేసిన రోబో మోడల్ పనితీరు అడిగి తెలుసుకున్నారు.జిల్లా విద్యా శాఖాధికారి ఎస్ అబ్రహాం కలెక్టరుకు వివరిస్తూ జిల్లా స్థాయి సైన్స్ ఫైయిర్ లో ఎంపికైన మూడు ప్రాజెక్టులు ఈ నెల 28 న కడప లో జరిగే రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు వెళతాయన్నారు.అనంతరం శ్రీసత్యసాయి గురుకులం కరెస్పాండెంట్ కలెక్టర్ డా.కే.మాధవీలత కు జ్ఞాపిక నుఅందచేశారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం డివిజన్ ఉప విద్యా శాఖాధికారి ఈవిబిఎన్ నారాయణ, అర్బన్ రేంజ్ డి ఐ.బి.దిలీప్ కుమార్, రూరల్ ఎమ్ఈఓ ఏ.దుర్గా తులసీదాస్, శ్రీసత్యసాయి గురుకులం కరెస్పాండెంట్ శ్యామ్‌సుందర్, ప్రిన్సిపాల్ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓడిఎల్&ఓఎల్ డైరెక్టర్‌గా ప్రొ. కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ బాధ్యతలు స్వీకరణ

కాకినాడ,మేజర్న్యూస్ : జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్శిటీ కాకినాడ (జెఎన్‌టియుకె) ఓపెన్ & డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) మరియు ఆన్‌లైన్ లెర్నింగ్ (ఓఎల్) డైరెక్టర్‌గా నియమితులైన ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ది.21.12.2023 గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు మాట్లాడుతూ ఓపెన్&డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) అనేది విద్యా రంగంలో ప్రస్తుత రోజుల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విధానం అని పేర్కొన్నారు. ముఖ్యంగా ఓడిఎల్ విధానం ద్వారా ఉన్నత విద్యను మరింత ప్రోత్సహించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఓడిఎల్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ మాట్లాడుతూ జెఎన్‌టియుకె యూనివర్శిటీలో ఓపెన్&డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్)ను కార్యక్రమాలను త్వరలో ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు.ఓపెన్ & డిస్టెన్స్ లెర్నింగ్ (ఓడిఎల్) మరియు ఆన్‌లైన్ లెర్నింగ్ (ఓఎల్) డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణను ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాద రాజు, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత మరియు డైరెక్టర్‌లు, స్పెషల్ ఆఫీసర్‌లు, ఓడిఎల్ కో-ఆర్డినేటర్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు అభినందించారు.

టెంటులోనే వంటావార్పు - రోడ్డు ప్రక్కనే భోజనం

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : ఎందుకయ్యా మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తావు, ముఖ్యమంత్రి అయ్యాక మీ సమస్యలు, నాసమస్యగా భావించి ఏకష్టం రానివ్వను, ప్రక్క రాష్ట్రాల కంటే అదనంగా అన్నీ ఇస్తానన్నావు,ఎప్పుడిదేం పరిస్థితి? గత పదిరోజులుగా ఆందోళన ఐనా! కనికరించని ప్రభుత్వం ,రేఖపల్లి సెంటర్లో అంగన్వాడీల నిరసన వినూత్నమైనరీతిలో జరిగింది. టెంటులోనే వంటావార్పు చేసి,రోడ్డు ప్రక్కనే(ఆందోళన జరుగు స్థలం) భోజనాలు చేసి నిరసన తెలియజేశారు.ఐనా ఎక్కడా తగ్గకుండా!భోజనాల అనంతరంమళ్లీ సాయంత్రం వరకు నిరసన కార్యక్రమం, కొనసాగించారు.ప్రభుత్వం సానుకూలంగా సమస్యలు పరిస్కారం చేసే వరకు ఆందోళనలు,నిరసన కార్యక్రమాలు, విరమించే ప్రశక్తేలేదని, సి.ఐ.టి.యు.జిల్లా కమిటీ సబ్యులు సున్నం రంగమ్మ,మండల అధ్యక్షులు నాగమణి,మండల కార్యదర్శి రాజేశ్వరి తెలియజేశారు.

దుగ్గన బాబి ఆధ్వర్యంలో క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : ముత్తానగర్ వినాయకుడు గుడి, అంబేద్కర్ బొమ్మ దగ్గర దుగ్గన బాబి ఆధ్వర్యంలో సత్యన్నారాయణ ఇంటి నందు కాకినాడ జనసేన పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి జనసేన పార్టీ ఇంచార్జ్ ముత్తా శశిధర్‌చే క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అక్కడి ప్రాంత క్రిస్టియన్ సోదర సోదరీమణుల కుటుంబాలతో కలిసి ముత్తా శశిధర్ ప్రార్ధనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణ, జాలి, ప్రేమ ఇవన్నీ అందరిపై చూపిస్తూ నడుచుకోవాలని బైబిల్ మనకి నిర్దేశిస్తోందనీ మనమందరం అది ఆచరించి ఆ ప్రభువు ప్రేమకు పాత్రులమవ్వాలని ఆకాంక్షించారు. ఇతరులకి సహాయం అందించడంలోనే దేవుని పట్ల నమ్మకాన్ని తెలియచేయడం అనీ, ఈ క్రిస్మస్ పండుగ దీనుల జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రార్ధించారు. ఈ కార్యక్రమంలో దుగ్గన బాబీ, సత్యన్నారాయణ మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక ప్రజలు, జనసేన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌గా సయ్యద్ సెహంషా

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ ఇన్చార్జ్ ఆఫీసర్‌గాసయ్యద్ సెహంషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ రేంజ్ ఆఫీసర్ గా పనిచేసిన మడకం అబ్బాయి దొర రాజమహేంద్రవరం సోషల్ ఫారెస్ట్‌కు బదిలీ అయినట్లు అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ రాజవొమ్మంగి ఇన్చార్జ్ రేంజ్ ఆఫీసర్ ఎస్ డి సెహంషా తెలిపారు. ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ సెహంషాకు స్థానిక సిబ్బంది స్వాగతం పలికిఅభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూఊర్లాకుల పాడులో టేక్ నర్సరీ సాగు చేస్తున్నట్లు, 1963లో పెంచిన టేక్ ప్లాంటేషన్ వయ్యాడలో 44హెక్టర్లు, వీరభద్రపురంలో 6హెక్టార్లు, తిమ్మాపురంలో8.5 హెక్టార్లు ఎన్యుమరేషన్ చేయాల్సి ఉందన్నారు. తుఫాన్ కారణంగా నంబరింగ్ ఆలస్యమైందని ఇప్పటికే నంబరింగ్ చేసి ఉంటే కటింగ్ ఆర్డర్స్ వచ్చి ఉండేవని 15 రోజుల్లో ఎన్యుమరేషన్ పనులు పూర్తి చేస్తామని, అనంతరంహార్వెస్టింగ్‌కు సిసిఎఫ్ నుండి ఆర్డర్స్ రానున్నట్లురేంజ్ ఆఫీసర్ తెలిపారు. రేంజ్ పరిధిలో ఐదు బేస్ క్యాంపులు ఉన్నాయని,అటవీ ప్రాంతంలో రాత్రుల యందు గస్తీ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని,కలపస్మగ్లింగ్ అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు, కలప స్మగ్లింగ్ కు పాల్పడే వారిపైకఠినమైనచర్యలుతీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఎఫ్ ఎస్ ఓ రాము, రైటర్ మధు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా 'సి.వి.రామన్' రాంబాబు జన్మదిన వేడుకలు

అమలాపురం, మేజర్ న్యూస్ : సర్ సి.వి.రామన్ విద్యా సంస్థలు వ్యవస్థాపకులు, విద్యా వేత్త రవణం రాంబాబు జయంతి వేడుకలు సర్ సి.వి. రామన్ స్కూల్‌లో గురువారం ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో విద్యార్థినీవిద్యార్థులు అందరూ రాంబాబు జయంతి వేడుకలలో పాల్గొన్నారు. రాంబాబు విద్యా ఆశయాలను స్కూల్ డైరెక్టర్ వేణుగోపాలరావు, స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ కే.పెద్దిరాజు మరియు ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆటో సోదరులు రాంబాబు యొక్క గొప్పదనం ఆయన మంచితనం గురించి వారు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విద్యా వ్యాప్తికి రవణం చేసిన కృషిని అందరూ కొనియాడారు. ఎందరో పేద విద్యార్థులకు రాంబాబు ఫీజులు రాయితీ ఇచ్చి ప్రోత్సహించారని కొనియాడారు.

జోసెఫ్ ప్రకాష్‌కు ఎమినేంట్ క్రిస్టియన్ అవార్డు ప్రధానం

అంబాజీపేట, మేజర్ న్యూస్ : అంబాజీపేట మండలం, తొండవరం గ్రామం, వెన్నపువారిపేట దగ్గర జై భీమ్ కాలనీకి చెందిన, ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ ప్రకాష్ మోసిగంటికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులలో ప్రతిభావంతులకు ఇచ్చే ఆంధ్ర రాష్ట్ర ఎమనెంట్ క్రిస్టియన్ అవార్డు ను అందుకున్నారు. ఈ అవార్డును ఈ నెల 20వ తారీఖున విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ప్రభుత్వం అత్యంత ఘనంగా నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రధానం చేసారు. రాష్ట్రవ్యాప్తంగా వున్న క్రైస్తవులలో ప్రతిభావం తులకు ఇచ్చే ఆంధ్ర రాష్ట్ర ఎమనెంట్ క్రిస్టియన్ అవార్డుని అందుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. అవార్డుతోపాటు రూ.20,000ల బ్యాంకు చెక్, సర్టిఫికెట్, శాలువాతో సన్మానించి నారు. పాస్టర్లు, విశ్వాసులు, బిషప్‌ల సమక్షంలో, క్రైస్తవులలో ప్రతిభావంతులను సీఎం సన్మానించినారు. చదువు నేర్పిన గురువు లకు, బంధువులకు మరియు కుటుంబ సభ్యులకు తన కృతజ్ఞతలు తెలియజేశారు. వారి సహకారం ఎంతో ఉందని తెలిపారు.

వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో 'నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట'

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ ఆదేశాల మేరకు నాదెండ్ల మనోహర్ గారి మాట కాకినాడలో అందరి నోట కార్యక్రమం రామకృష్ణారావుపేటలో జనసేన పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాసిరెడ్డి శివ ఆధ్వర్యంలో గురువారం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కాములు చేయడంలో జగన్మోహన్ రెడ్డిని మించినవారు ఈ ప్రపంచంలో లేరని, ఆఖరికి అధికారిక లెక్కల ప్రకారం ఇచ్చే పెన్షన్‌లో కూడా తప్పుడు లెక్కలు ఇస్తూ ఈ నెలలో సుమారు 19 వేల పెన్షన్లు నిలిపేసారని ఈ విషయాన్ని గణాంకలతో సహా నాదెండ్ల మనోహర్ గురువారం ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం జరిగిందని అంటూ, ఇలాంటి ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజలు అంధకారంలోకి వెళ్లిపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దెదిగడం జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో నాయకులు ఆకులు శ్రీనివాస్, వాసిరెడ్డి సతీష్ కుమార్, బ్రహ్మాజీ, చంటి రెడ్డి, సాయి యాదవ్, రామారావు, సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం గోడి గ్రామంలో గోడిసెంటర్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎస్సీ సంక్షేమ అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు జరిగినవి. గోడి సెంటర్ నందు అల్లవరం వైఎస్ఆర్సిపి ఎంపీపీ, జడ్పిటిసి వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు వాలంటీర్లు, గృహ సారథులు సమక్షంలో జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తరువాత కేక్ కట్ చేసి అందరికీ పంచడం జరిగింది. బొమ్మి నరసింహమూర్తి మరియు మంగాయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ వృద్ధులకు, వికలాంగులకు సుమారు రెండు వందల మందికి పైగా దుప్పట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఇజ్రాయిల్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ ప్రదాత,పేద ప్రజల ఆశాజ్యోతి, మన ప్రియతమ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నారని, రాబోయే 2024 ఎలక్షన్లో మరల ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి దోహదపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పిటిసి కొనుకు గౌతమి మహేష్, వైస్ ఎంపీపీ వడ్డి గంగా, తిక్కిరెడ్డి శ్రీనివాస్, పులుసు గంటి రాజేశ్వరి, బర్రె సీతా రత్నం, రాకాపు విజయలక్ష్మి, నిచ్చెనకోళ్ల మౌనిక, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

యువగళం నవశకానికి నాంది - డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు

కాకినాడ, మేజర్ న్యూస్ : యువగళం నవశకానికి నాంది అని విజయనగరం జిల్లా పోలిపల్లిలో బుధవారం జరిగిన విజయోత్సవానికి విచ్చేసిన లక్షలాది మంది ప్రజలకు కృతజ్ఞతాభివందనలు తెలిపారు. జనసేన పవన్ కళ్యాణ్ నిజాయితీ, విజనరీ నాయకుడు తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కలయిక మన రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని అలాగే మన యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో నేర్చుకున్న అనుభవం మన రాష్ట్ర ప్రజలు అందరికీ చాలా ఉపయోగపడుతుందని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ప్రస్తుత జగన్ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేస్తూ రాష్ట్రంలో రోడ్లు లేక రాజధాని అభివృద్ధి చెందక ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా పూర్తి చేయకుండా అలాగే ఉద్యోగస్తుల్ని పోలీసుల్ని కూడా ఇబ్బంది పెడుతూ బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారికి మళ్లిస్తూ ఇస్తూ సంక్షేమం పేరుతో ప్రజలను మోసగిస్తున్న జగన్ ప్రభుత్వానికి త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. అలాగే వచ్చే ఎన్నికల్లో జనసేన తెలుగుదేశం పార్టీలకు ప్రజలు మద్దతు ఇచ్చి వచ్చే ఎన్ని కల్లో చంద్రబాబు నాయుడుని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని రాష్ట్ర ప్రజల అందర్నీ కోరి ప్రార్థిస్తున్నాను, అలాగే అలా నిన్న జరిగిన విజయోత్సవ సభను జయప్రదం చేయటానికి సహకరించిన జనసేన నాయకులకు, కార్యకర్తలకు అలాగే తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రజలందరకు కృతజ్ఞతాభివందనాలుతెలియజేస్తున్నానన్నారు. కరప మండల అధ్యక్షులు దేవ వెంకన్న మాట్లాడుతూ ఎంత అశేష జనవాహిని చూస్తే వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని తెలియజేశారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఉపేంద్ర, వెంకట్, లక్ష్మి, భాస్కర్, చౌదరి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల వెల్లువ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం మూడవ విడత అంతర్ కళాశాలల స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కల్చరల్ లిటరల్లీ మీట్ కర్నూలు జిల్లా మహానంది వ్యవసాయ కళాశాలలో జరిగిన పోటీలలో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని పలు బహుమతులు సాధించారు. అందులో ట్రిపుల్ జంప్ లాంగ్ జంప్ లో చంద్రశేఖర్ డిస్కోలో వెంకటేష్ నాయక్ 3000 మీటర్లు 1500 మీటర్లు రన్నింగ్ లో మోక్ష మరియు 100 మీటర్స్ 400 మీటర్స్ రన్నింగ్ లో మహాలక్ష్మి ప్రియ బహుమతులు సాధించారు. క్రికెట్ వాలీబాల్ ఫుట్బాల్ లలో మంచి ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలను దగ్గర ఉండి ఆఫీసర్ ఇన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ విజయ శంకర్ బాబు డాక్టర్ జి రమేష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ చవాన్ శ్యామరాజ్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు జీవితంలో ఆటలు మరియు క్రీడలు చాలా ముఖ్యమైనవన్నారు. ఆటలు మరియు క్రీడలలో పాల్గొనే వారు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండే అవకాశం ఉన్నందున వారు జీవితంపై మంచి దృక్పథాన్ని కలిగి ఉంటారని, వారి ఆలోచనా సామర్థ్యాన్ని మరియు శ్రద్ధను మెరుగుపరచడానికి మరియు వారి నాయకత్వ గుణాన్ని పెంపొందిస్తుందని, విద్యార్థినీ విద్యార్థులు క్రీడలు లేదా ఆటలలో పాల్గొన్నప్పుడు, వారు మరింత తెలివైనవారుగా, శక్తివంతంగా మరియు ధైర్యంగా ఉంటారని వివరిస్తూ ఈ సందర్భంగా వారందరినీ అభినందించారు.

కొవ్వూరులో ఘనంగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం హోంమంత్రి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనతంరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సభా ప్రాంగణమంతా జయ జయ ధ్వానాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. నవరత్నాల సృష్టికర్త, సంక్షేమ సారథి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనతో రాష్ట్రంలో స్వర్ణ యుగం వచ్చిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్య రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొచ్చి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. నాడు-నేడు కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను నభూతో నభవిష్యత్ అన్నవిధంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేశారని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య ఒక ఆయుధంగా భావించి అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రంలో 12 శాతం నుంచి 6 శాతానికి పేదరికాన్ని తగ్గించారని తెలిపారు. అలాగే వైద్యరంగంలో తండ్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి ఆరోగ్య సేవలను పెంచడమే కాకుండా.. ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షలకు పెంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అప్పుల భారం ఉన్నా, కరోనా విపత్తుతో అధిక భారం పడినా వెనుకంజ వేయకుండా ప్రతి హామీని నెరవేర్చారాన్నారు. అలాగే మహిళా సాధికారిక కోసం వైఎస్ఆర్ ఆసరా, చేయూత, కాపునేస్తం, ఈ బీసీ నేస్తం వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 32 లక్షల మహిళలకు పుట్టింటి కానుకగా ఇంటి స్థలం, ఇల్లు ఇచ్చామన్నారు. పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని.. ఆయురారోగ్యాలతో చిరకాలం సీఎంగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కొవ్వూరులో స్థానికంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు డాక్టర్లు, సిబ్బంది, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

షేక్ ఖాదర్ జిలానీకి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు షేక్ ఖాదర్ జిలానీ సిద్ధాంత వ్యాసం "డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ ఏఎంసి లోడెడ్ సిపిడబ్ల్యు పెద్ వైడ్ బ్యాండ్ యాంటెన్నా ఫర్ ఐఓటి అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది.

షేక్ ఖాదర్ జిలానీ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కె.సత్యప్రసాద్ మరియు గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.పి.సిద్దయ్య ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

బి.ఎన్.శ్రీనివాసరావుకు జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ, మేజర్ న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు బి.ఎన్.శ్రీనివాసరావు సిద్ధాంత వ్యాసం "డిజైన్ ఆఫ్ ఏరియా ఎఫీషియంట్ లో పవర్ స్రామ్ ఆర్కిటెక్చర్ యూజింగ్ ఏ నోవల్ త్రీ ట్రాన్సిస్టర్ స్రామ్ సెల్ అండ్ సిఎంఓఎస్ డిజిటల్ సర్క్యూట్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూని కేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. బి.ఎన్.శ్రీనివాసరావు తన సిద్ధాంత వ్యాసాన్ని విజయనగరంలోని జెఎన్‌టియు గురజాడ విజయనగరం ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.చంద్రభూషణరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

ఎస్సై ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ ప్రభంజనం

– సివిల్, రిజర్వ్ ఎస్సై విభాగాల్లో 'శ్యామ్' కే మొదటి ర్యాంకులు
– 411 పోస్టులలో 303కు పైగా ఎస్సై ఉద్యోగాలు కైవసం

కాకినాడ,మేజర్‌న్యూస్ :ఆంధ్రప్రదేశ్ ఎస్సై ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు మరోసారి ప్రభంజనం సృష్టించారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం రాత్రి విడుదల చేసిన తుది ఫలితాలలో శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అత్యధిక ర్యాంకులు సాధించారు. మొత్తం 411 పోస్టులకు గాను 303కు పైగా ఎస్సై ఉద్యోగాలను సాధించి రాష్ట్రంలోనే శ్యామ్ ఇనిస్టిట్యూట్ ఉత్తమ సంస్థగా నిలిచింది. ఈ ఫలితాలతో మరోసారి శ్యామ్ ఇనిస్టిట్యూట్ తన సత్తాను చాటుకుంది.ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరి శ్యామ్ ఓ ప్రకటన విడుదల చేశారు. ఎ.పి. సివిల్ ఎస్సై విభాగంలో రాష్ట్ర మొదటి ర్యాంకును ఎ.రామచంద్రారెడ్డి 400 మార్కులకు గాను 288 మార్కులతో సాధించారన్నారు. అలాగే రాష్ట్ర మహిళల విభాగంలో ఎల్.కృష్ణవేణి 273 మార్కులతో మొదటి ర్యాంకును సాధించారని తెలిపారు.రిజర్వ్ ఎస్సై విభాగంలో ఆర్.కోటారావు 300 మార్కులకు గాను 190.5 మార్కులు సాధించి

రాష్ట్ర మొదటి ర్యాంకును కైవసం చేసుకున్నారన్నారు. సివిల్ ఎస్సై విభాగంలో తమ విద్యార్థులు మొదటి 10 ర్యాంకులలో 1,2,3,4,5,6,7 వంటి ఉత్తమ ర్యాంకులతో పాటు, రిజర్వ్ ఎస్సై విభాగంలో కూడా మొదటి 10ర్యాంకులలో 8ర్యాంకులను మా ఇనిస్టిట్యూట్ విద్యార్థులే దక్కించుకోవడం విశేషమన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో మొత్తం నాలుగు జోన్లలోనూ పురుష, స్త్రీ కేటగిరీలలో మొదటి ర్యాంకులను శ్యామ్ విద్యార్థులే దక్కించుకొని మాసంస్థ ప్రతిభను చాటారని తెలిపారు. సివిల్ ఎస్సై విభాగంలో మొత్తం 315 ఉద్యోగాలలో 227 ఎస్సై ఉద్యోగాలను శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులుదక్కించుకున్నారని, రిజర్వ్ ఎస్సై విభాగంలో కూడా 96 ఉద్యోగాలలో76ఎస్సై ఉద్యోగాలను శ్యామ్‌విద్యార్థులు కైవసం చేసుకున్నారన్నారు.ఈ సందర్భంగా శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరి శ్యామ్ మాట్లాడుతూ శ్యామ్ ఇనిస్టిట్యూట్ స్థాపించిన 23 ఏళ్లలో ఇప్పటి వరకూ 16 వేలకు పైగా ఉద్యోగాలు సాధించామని, అదేవిధంగా ఈ ఏడాది ఎస్సై ఫలితాలలో రాష్ట్రంలోనే శ్యామ్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు అధిక సంఖ్యలో ఎస్సై ఉద్యోగాలను సాధించడం గర్వకారణమని,తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఏనోటిఫికేషన్ విడుదలైనా శ్యామ్ విద్యార్థులే అత్యధిక పోస్టులను కైవసం చేసుకోవడానికి శ్యామ్ ఇనిస్టిట్యూట్ అందించే అత్యుత్తమ శిక్షణే ముఖ్య కారణమన్నారు. ఎస్సై ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, అత్యుత్తమ విద్యను అందించిన అధ్యాపక బృందాన్ని, అధ్యాపకేతర బృందాన్ని శ్యామ్ ఇనిస్టిట్యూట్ అధినేత గుంటూరి శ్యామ్ అభినందించారు.

అంగన్వాడీ కార్యకర్తల మానవహారం



ఎటపాక, మేజర్‌న్యూస్ :అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో గత పది రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు,ఆయాలు రోజువారీ కార్యక్రమాల్లో భాగంగా గురువారం మానవహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడి యూనియన్ తరపున చేస్తున్న పోరాటాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం 2017 వ సంవత్సరం నుండి పెండింగ్ బిల్లులు, అంగన్వాడీ కేంద్రాల రెంటు బిల్లులు, పెండింగ్ వేతనాలను చెల్లించకుండా అంగన్వాడీ ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందని, విసిగి వేసారిన అంగన్వాడీ ఉద్యోగులు ఈరోజు రోడ్డెక్కి మానవహారం చేసే పరిస్థితి ఏర్పడిందని, అయినా కానీ రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. దేశంలో ఆరోగ్యకరమైన తల్లులు,ఆరోగ్యకరమైన శిశువులు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యం, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడుతున్నది అంగన్వాడీ కేంద్రాలు మాత్రమేనని, అయినప్పటికీ ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించే దాంట్లో భాగంగా ఈ కార్యకర్తల కృషిని గుర్తించకపోగా సరైన వేతనాలు ఇవ్వక సమయానికి జీతాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె చేస్తున్నదని తెలిపారు.గురువారం జరిగిన మానవహారం కార్యక్రమంలో సిఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి పూనెం సత్యనారాయణ, వి.ఆర్.పురం సిపిఎం పార్టీ నాయకులు లాలారపు ప్రకాష్‌రావు, సిఐటియు ఎటపాక బాధ్యులు ఆకిసెట్టి రాము, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వ పాలన

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వ పాలన చేస్తున్నారని ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. మండల పరిధి లింగంపర్తి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే వరుపుల స్వగృహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ ఎమ్మెల్యే నివాళులర్పించారు. వైయస్ జగన్ జన్మదినాన్ని పురస్కరించుకొని కేకు కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరుపులు మాట్లాడుతూ బీ.సీ ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీ ,బడుగు, బలహీన వర్గాల ప్రజా సంక్షేమమే పరమావధిగా, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా, రాజన్నరాజ్యమే లక్ష్యంగా,ప్రజాస్వామ్య పరిరక్షనే పార్టీ సిద్ధాంతంగా, జన హృదయాలను గెలుచుకున్న నాయకుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం వరుపుల సుబ్బారావు సతీమణి వెంకటలక్ష్మి , కుమారుడు సూరిబాబు చేతులుమీదుగా వృద్ధ మహిళలుకు చీరలు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయుకులు వాసిరెడ్డి జమీల్,కురివెళ్ళ రామరాజు,వల్లంరెడ్డి నరసారావు,వడ్డి సీతయ్య, అల్లు తాతాజీ ,కురివెళ్ళ గుర్రాజు,సుంకర వెంకటేశ్వర్లు,కురివెళ్ళ రాజా,వెలుగుల సూరిబాబు, పితాని శ్రీను, మంచినీళ్ల కాళీ,చాలగాలి మరినీయ్య, వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా నారా బ్రహ్మిణి జన్మదిన వేడుకలు

– పేదలకు దుప్పట్లు, భోజన వితరణ
– విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు పంపిణీ

కాకినాడ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సతీమణి నారా బ్రహ్మిణి జన్మదిన వేడుకలు లోకేష్ యువజన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో భాగంగా ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, ఫౌండేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెరుకూరి సాయిరామ్ వర్మ ముఖ్య అతిథులుగా పాల్గొని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎన్టీఆర్, వంగవీటి రంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేశారు. ఈసందర్భంగా పేదలకు దుప్పట్లు, భోజన సదుపాయం, ఐదుగురు పేద విద్యార్థులకు విద్య నిమిత్తం నగదు ప్రోత్సాహకాలు అందించారు. ఈ సందర్భంగా సుబ్బు, సాయిరామ్ వర్మ మాట్లాడుతూ లోకేష్ పాదయాత్ర విజయవంతం అయిందని, రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయడం తథ్యమన్నారు. ఫౌండేషన్ సేవలు మరింత విస్తృతం చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు సుబ్బు, సాయిరామ్ వర్మలను భారీగజమాలతో సత్కరించారు.కార్యక్రమంలో ఫౌండేషన్ రాష్ట్రమహిళా ప్రధానకార్యదర్శి పులి పద్మకుమారి, దంతులూరి వినోద్ వర్మ, బొక్కనూకరాజు, షేక్ రెహమాన్,బొక్క నందకుమార్, మండపాక నాగబాబు, కర్రి వీరబాబు, అడపా జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి జగనన్న తోనే సాధ్యం

– గొంగడి వెంకట రామిరెడ్డి

ఎటపాక,మేజర్‌న్యూస్ : రాష్ట్ర అభివృద్ధి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డితోనే సాధ్యం అని గుండాల ఎంపిటిసి గొంగడి వెంకటరామిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ అనంత బాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి సూచనల మేరకు గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో భాగంగా భారీ కేకును కట్ చేసి పురుషోత్తపట్నం ప్రజా ప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 కి ముందు తాను చేసిన 3,648 కిలోమీటర్ల పాదయాత్రలో ప్రజల కష్టాలను చూసి నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా మేనిఫెస్టోలో లేని ఎన్నో సంక్షేమ పథకాలను కూడా ప్రజల కోసం తీసుకురావడం జరిగిందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలను నిర్మించి విజయవంతంగా నడుస్తున్న నేపథ్యంలో, ఇతర రాష్ట్రాల వాళ్లు కూడా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకొని ఈ గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థలను తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ మా వెన్నంటే ఉండి మమ్మల్ని ప్రోత్సహించే మా ఆశాజ్యోతి మా జగనన్న అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, పురుషోత్తపట్నం సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి దామెర్ల రేవతి, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, బైరెడ్డి నరేందర్ రెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, ప్రగల్ల రమేష్, సారెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, దామెర్ల దుర్గయ్య, భోగాల చెన్నారెడ్డి, వాసిరెడ్డి సుబ్బమ్మ, వైయస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

హ్యాపీ బర్త్‌డే సీఎం సార్..

గోకవరం, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎస్వీఆర్ ఫంక్షన్ హాల్ ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు ఆధ్వర్యంలో జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి జగన్ కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భవిత సెంటర్లో దివ్యాంగుల పిల్లలకు వీల్ చైర్స్ అందజేసి హెడ్ ఫోన్స్ పంపిణీ చేశారు. పిల్లలకు విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తూ ఎన్నో అభివృద్ధి సంక్షేమాలను అందించి మంచి ముఖ్యమంత్రిగా పేరు తెచ్చుకుని ప్రజల హృదయాల్లో నిలిచారని తెలిపారు. ఎంపీపీ శ్రీవల్లి మాట్లాడుతూ జగనన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ పది కాలాలపాటు జగనన్న చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని తెలియజేశారు, స్వయంగా ఎంపీపీ దివ్యాంగుల పిల్లలకు భోజనాలను వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తులో పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బిజెపి పార్టీ మద్దతు..

గోకవరం, మేజర్ న్యూస్ : అంగన్వాడీలు చేసే నిరవధిక సమ్మెకు బిజెపి పార్టీ నాయకులు మద్దతుగా సంఘీభావం తెలిపారు. జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలంటూ అంగన్వాడీలు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ.. తాము అడిగిన న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే తీర్చాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 26 వేల రూపాయల వేతనాన్ని పెంచాలంటూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చే వేతనం కన్నా అదనంగా ఇస్తానన్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు మాట తప్పడంటూ ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా మంగరాజు, మండల బిజెపి అధ్యక్షులు సత్తి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనుకోటి బాపన్న దొర, మండల ఉపాధ్యక్షులు బత్తుల వెంకన్న బాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు అడప దొర బాబు, మండల కార్యదర్శి పిల్లా సత్యనారాయణ, కుంచె నాగేశ్వరరావు, కటకం బూరయ్య, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

యువగళం నవశకం విజయవంతం

– జగన్ రెడ్డి పని అయిపోయింది
– మార్పు మొదలైంది – కొండబాబు

కాకినాడ, మేజర్ న్యూస్ : వైసిపి ప్రభుత్వ అరాచక విధ్వంసక పాలనలో రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పిస్తూ, రాష్ట్ర భవిష్యత్తును కాంక్షిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర ముగింపు సందర్భంగా విజయనగరం జిల్లా పోలిపల్లి లో నిర్వహించిన నవశకం బహిరంగ సభ జనసునామీని తలపించిందని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు.కాకినాడ సిటీ టిడిపి కార్యాలయంలో గురువారం కొండబాబు మీడియాతో మాట్లాడతూ విజయనగరం జిల్లా పోలిపల్లిలో నిర్వహించిన నవశకం బహిరంగ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి తెలుగుదేశం పార్టీ శ్రేణులు, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో సభా ప్రాంగణం అశేష జన వాహినితో కిక్కిరిసిపోయిందని, సైకో జగన్ రెడ్డి పతనానికి ఇది ఆరంభ సభ మాత్రమేనని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతో తెలుగుదేశం జనసేన పార్టీలో కార్యాచరణతో ముందుకు ముందుకు వెళ్లడం జరుగుతుంద, జగన్ రెడ్డి ప్రభుత్వం ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ బస్సులు అందకుండా ఎన్ని ఆటంకాలు, అవరోధాలు సృష్టించినా తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు, అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చారని, ఇది టిడిపి జనసేన విజయానికి శుభసంకేతమని, టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ వంటి మహామహులు సభకు హాజరు కావడంతో చరిత్రలో ఇంతకుముందు జరగని రీతిలో నవశకం బహిరంగ సభ విజయవంతం అయిందని, నవశకం బహిరంగ సభతో తాడేపల్లి ప్యాలెస్ వణుకుతుందని, జగన్ రెడ్డి ప్రభుత్వ పతణానికి నాంది మొదలైందని తెలిపారు.ఈ సమావేశంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదులు సాయిబాబా, పలివెల రవి, అంబటి చిన్న, బంగారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు సేవలు

కొవ్వూరు, మేజర్ న్యూస్ : ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేదలకు సేవలు అందించవచ్చని అక్షయపాత్ర ఫౌండేషన్ చైర్మన్, 15వ వార్డ్ కౌన్సిలర్, శ్రీ రామా సొసైటీ చైర్మన్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర అన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా పట్టణంలోని యానాది కాలనీ లోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో ఉచిత దంత,కంటి వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రవీంద్ర మాట్లాడుతూ ఇటువంటి వైద్య శిబిరాల నిర్వహణ ద్వారా పేదలకు సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ శిబిరంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ అనుబంధ సంస్థ వైద్యులు సిబ్బంది వైద్యశాల నిర్వహించారు. అదే విధంగా దంత వైద్యులు సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కంటికి ఆపరేషన్ అవసరమైన వారికి వేమగిరి హాస్పిటల్‌లో నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా కళ్ళజోళ్ళు అవసరమైన వారికి ఉచితంగా అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

వెంకన్నకు 80 గ్రాములు బంగారంతో 108 బంగారు పుష్పాలు అందజేత

అత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి మండపేటకు చెందిన వేగుల్ల వీరవేంకట సత్యనారాయణ చౌదరి, రేణుక దేవి దంపతులు 80 గ్రాములు బంగారంతో 108 పుష్పాలు స్వామివారికి అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఈవో ముదునూరు సత్యనారాయణ రాజు, కమిటీ సభ్యులు, అర్చక స్వాములు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

కానూరు హైస్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

పెరవలి, మేజర్ న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు డిసెంబర్ 21వ తేదీ గురువారం నిడదవోలు శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు చేతుల మీదగా టాబ్లు పంపిణీ చేశారు. పాఠశాల నందు 8వ తరగతి చదువుతున్న కానూరు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారం విద్యార్థులకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచ్చితంగా సరఫరా చేస్తున్న టాబ్లను అందజేసిన నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడుతో పాటు పెరవలి మండల ఎంపీపీ కార్చెర్ల సీతారాం ప్రసాద్, జడ్పీటీసీ కొమ్మిశెట్టి రామాంజనకిచ్చు, రాష్ట్ర డైరెక్టర్ పెరవలి మండల వైసీపీ అధ్యక్షులు వీరమల్ల సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చందు, కానూరు సొసైటీ చైర్మన్ కరుటూరి ఉదయభాస్కరరావు గ్రామ వైయస్సార్సీపీ అధ్యక్షుడు కరుటూరి గోపాలకృష్ణ కొమ్మిశెట్టి రాము అంబటి బ్రహ్మయ్య వైఎస్ఆర్సీపీ మండల, కానూరు, ఉసులుమర్రు, కానూరు అగ్రహారం గ్రామ నాయకులు కార్యకర్తలు, మండల విద్యాశాఖ అధికారి స్వరూప్ కానూర్ హైస్కూల్ ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పిల్లలు పాల్గొన్నారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న "మరిగొమ్ము" చెరువు తూము

– సంబంధిత అధికారులు పట్టించుకోండి

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వరరామచంద్రాపురం, వండల కేంద్రంలోని ,శ్రీరామగిరి గ్రామ శివారు "చెరువు మరిగొమ్ము" తూము కూలదానికి సిద్ధంగా ఉంది. వాహనాలు తిరిగే మార్గం కావడంతో రైతులు, కూలీలు, కల్తనూరు, చొక్కనపల్లి, కొత్తూరు, శ్రీరామగిరి, సీతంపేట,మొద్దులగుడెం,గ్రామాల ప్రజలు,వ్యవసాయ రైతులు ఈ మార్గం గుండా తిరుగుతూ ఉంటారు.సంబందిత అధికారులు స్పందించి ప్రమాదం జరగక ముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆయా గ్రామ ప్రజలు కోరుతున్నారు.

రూ.4.98 లక్షలు శ్రీ నూకాలమ్మ హుండీ ఆదాయం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, కాండ్రకోట గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ నూకాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు హుండీల లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఓ తలాటం వెంకట సూర్యనారాయణ తెలుపుతూ 7నెలల 10 రోజులకు గాను రూ.4,98,996/-ల ఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయ్ కుమార్ దేవస్థాన ఛైర్మన్ గవరసాన వీరాస్వామి, ధర్మకర్తల మండలి సభ్యులు, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, గ్రామ నాయకులు, భక్తులు, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓటుహక్కుపై అవగాహన, బైక్ ర్యాలీ- పాల్గొన్న ఆర్డీఓ, డిఎస్‌పి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో స్థానిక ఆర్డీఓ కార్యాలయం వద్ద ఓటు హక్కుపై అవగాహన బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దాపురం ఆర్డీఓ జె.సీతారామారావు, డిఎస్‌పి కె.లతాకుమారిలు పాల్గొని బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, మరిముఖ్యంగా యువత ఓటుహక్కును వినియోగించుకో వారు పిలుపునిచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ పెద్దాపురం మున్సిపల్ సెంటర్, మెయిన్‌రోడ్, దర్గాసెంటర్, కొత్తపేట పెట్రోల్ బంక్ సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో స్లోగన్‌లతో సూపర్‌వైజర్లు, బిఎల్‌ఓలు, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం తహశీల్దార్ వజ్రపు జితేంద్ర, మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర, సిఐ వై.రవికుమార్, సామర్లకోట కమీషనర్ రామారావు, సామర్లకోట తహశీల్దార్ కుమారి, పెద్దాపురం ఎస్సై వెలుగుల సురేష్, నియోజకవర్గంలోని బిఎల్‌ఓలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జిల్లాలో ఈ ఏడాది రు.48.67 కోట్లతో

15210 మంది విద్యార్థులకు ట్యాబ్ అందిస్తున్నాం

- లక్ష్యాలను నిర్ధేశించుకొని ఆ దిశగా ఇష్టంతో కష్ట పడితే ఫలితాలు సాధ్యం
- కలెక్టరు డా. కే. మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పోటీ ప్రపంచంలో మరింత రాణించే విధంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉచిత ట్యాబ్ లనుఅందజేసినాణ్యమైనభోధనా విధానాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో అందించడం జరుగుతోందనిజిల్లాకలెక్టర్‌డా.కె.మాధవీలత పేర్కొన్నారు.

గురువారం రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉచిత ట్యాబ్ ల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మాధవీలత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. కె. మాధవీలత మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రివైఎస్.జగన్మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో కీలక మార్పులు తీసుకొచ్చి డిజిటల్ బోధనా విధానాన్ని అందించడం జరిగిందన్నారు.పాఠశాలల అభివృద్ధి అత్యంత ప్రాధాన్యత నిస్తూ నాడు- నేడు పనులు ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా పౌష్టికాహారాన్ని అందిస్తూ బాలబాలికలకు మధ్యాహ్న భోజన పథకం తో పాటు రక్తహీనతకు గురి కాకుండా చిక్కీలను అందిస్తూ వారిలో రోగనిరోధక శక్తిని పెంచుతున్నారన్నారు. అమ్మఒడి పథకం ద్వారా తల్లి తండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపేందుకు తల్లుల ఖాతాల్లో 15 వేల రూపాలయలు జమ చేసి వారి ఆర్థికంగా చేయూత నివ్వడమే కాకుండా జగన్న కానుక క్రింద స్కూలు డ్రస్, పాఠ్య పుస్తకాలు, షూలు, నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్ వంటివి ఉచితంగా అందించి ఎటువంటి ఆటకం లేకుండా విద్యార్థులుచదుకునేందుకుప్రభుత్వంఅండగా నిలుస్తోంద న్నారు. ఉన్నత స్థాయిలోనికి ఎదగాలంటే కష్టపడే తత్వం పట్టుదల, లక్ష్యాలు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఏదీ కష్టపడకుండా సాధించలే మని ఈరోజు నేను కలెక్టరుగా ఉన్నానంటే నిరంతరం పట్టుదల కృషితో మాత్రమే అది సాధ్యమైందని కలెక్టరు మాధవీలత పేర్కొన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అత్యున్నత విద్యా భోదన అవకాశాలను పాఠశాలలో ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలు ప్రయివేట్ పాఠశాలకంటే ఎంతో దీటుగా ఈరోజు ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అందుబాటులోకి రావడం నిజంగా మీ అదృష్టం అని కలెక్టరు విద్యార్థులకు సూచించారు.

తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల విద్యా ప్రయోజనం కోసం ఈ ఏడాది రు.48.67 కోట్లతో 15210 మంది విద్యార్థులకు ట్యాబ్‌ల అందిస్తున్నామన్నారు. గత ఏడాది రు.56.80 కోట్లతో విద్యార్థులకు ఉపాధ్యాయులకు కలపి 17736 ట్యాబ్‌లను అందిచామన్నారు. టాబ్స్ ద్వారా యానిమేటెడ్ వీడియోలు, క్విజ్‌లు మరియు మరిన్నింటి ద్వారా అభ్యాసాన్ని ఇంటరాక్టివ్, విద్య పట్ల సమగ్ర దృక్పథంతో,రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేసిందన్నారు పిల్లలు తమ అకాడెమిక్ డెవలప్‌మెంట్ కోసం ట్యాబ్‌లను సమర్థవంతంగా ఉపయోగిస్తూ, భావనలను, దృశ్యమానంగా మరియు స్వీయ విశ్లేషణతో అర్థం చేసుకొనేందుకు ఇది ఒక చక్కని అవకాశంగా కలెక్టరు పేర్కొన్నారు.బైజస్‌యాప్‌ప్రయోగాత్మకంగా నేర్చుకోవడంపై కూడా దృష్టిసారిస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామన్నారు.

సిఎం జగన్ జన్మదినం పురస్కరించుకుని రక్తదానం శిబిరం - పాల్గొన్న దవులూరి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని గురువారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక వైసిపి పార్టీ కార్యాలయం వద్ద మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మరియు పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో కులం, మతం, వర్గం, రాజకీయం చూడకుండా అర్హతనే ప్రామాణికంగా తీసుకుని, సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌కే దక్కిందని, అటువంటి మహా నాయకుడు జన్మదినం పురస్కరించుకుని, రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీ, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, సామర్లకోట ఛైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణా కృష్ణమూర్తి, సామర్లకోట, పెద్దాపురం ఎంపిపిలు, కౌన్సిలర్ విడదాసరి రాజా, పలువురు కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, నల్లల గోవిందు, నరాలశెట్టి త్రినాథ్, పిఎసిఎస్ అధ్యక్షులు పల్లా గంగారావు, పరిమి శ్రీను, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దివిలి కిట్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు రక్తదానం చేశారు. దీనిలో భాగంగా దొరబాబు ఆధ్వర్యంలో భారీ కేక్‌ను కట్ చేశారు.

గొల్లప్రోలులో తూతూ మంత్రంగా బడ్జెట్ సమావేశం

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం నందు చైర్పర్సన్ శ్రీమతి గండ్రెటి మంగతాయారు అధ్యక్షతన గురువారం నిర్వహించిన నగర పంచాయతీ బడ్జెట్ ప్రత్యేక సమావేశం తూతూ మంత్రంగా నిర్వహించబడిందని స్థానిక కౌన్సిల్ సభ్యులు పేర్కొంటున్నారు. దీనిలో భాగంగా అధికార పార్టీకి చెందిన 3 వార్డు కౌన్సిలర్ మైను0 భవాని సమావేశంలో చైర్ పర్సన్ మంగతాయారిని ప్రజా సమస్యలపై ఇలా ప్రశ్నించారు పట్టణ పరిధిలో అభివృద్ధి కానరావడం లేదన్నారు కొన్ని ప్రాంతాలకు త్రాగునీటి సమస్య ఏర్పడుతుందన్నారు3వార్డు ప్రజలకు అధికారులు సక్రమమైన రీతిలో స్వచ్ఛమైన త్రాగునీరు విడుదల చేయటంలో విఫలమవుతున్నారని కౌన్సిల్ సమావేశంలో3 వార్డ్ కౌన్సిలర్ మైనం భవాని ఆవేదన వ్యక్తపరిచారు అలాగే పలువురు కౌన్సిలర్లు పట్టణంలో పారిశుద్ధ్య వ్యవస్థ అద్వానంగాఉందని సమావేశంలో ఆరోపించారు దీనిపై గొల్లప్రోలు నగర పంచాయతీ కమిషనర్ సభ్యుల సమస్యలకు పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ వి వరించారు సమావేశం అనంతరం గొల్లప్రోలు నగర పంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను చైర్ పర్సన్ గండేటి మంగతాయారు ఆధ్వర్యంలో 17వ వార్డు కౌన్సిలర్ గండ్రె టీ శ్రీరామచంద్రమూర్తి కేక్ కట్ చేసి జ్యోతి ప్రజ్వలన్న చేసి జగన్ జన్మదిన వేడుకలను వైయస్సార్ పార్టీ నాయకులు కౌన్సిలర్లు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుడు మొగ లి అయ్యారావు గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘం చైర్మన్ జ్యోతుల బీముడు తదితర అధికార పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో జగన్ స్థానం సుస్థిరం - ఒమ్మి రఘురామ్

- ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యం,సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమంలో పలు విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి,పలు సంస్కరణలు అమలుపరిస్తూ సుస్థిర స్థానం సంపాదించారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని ఘనంగా వేడుకలు జరుపుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ స్వగృహంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. తదుపరి శివాజీ వీధిలో ఉన్న వై యస్ ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదుపరి జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఇన్ పేటెంట్స్ కు ఔట్ పేటెంట్స్ కు యాపిల్ పళ్ళు పంపిణీ చేశారు.తదుపరి జగ్గంపేట భవితా స్కూల్లో పిల్లలతో కలసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు గొల్లపల్లి శ్రీను, ఆకుల శ్రీధర్, చెరుకూరి జయరాజు, వై యస్ ఆర్ సేవాదళ్ జిల్లా కార్యదర్శి కొట్టు శివరామ కృష్ణ, జగ్గంపేట మండల సేవాదళ్ కన్వీనర్ కీలపర్తి వీరబాబు, జగ్గంపేట టౌన్ ప్రెసిడెంట్ కాపవరపు ప్రసాద్, నీలపల్లి అప్పారావు,వాసుపల్లి తులసి,కంటిపల్లి నాగమణి, దత్తి శ్రీనివాసు, పైలా చైతన్య, కట్టు రాజు,మారిశెట్టి సూర్యారావు, వైభోగుల వీరబాబు, కమ్మరి సూరిబాబు,నక్కా వీరబ్రహ్మం,కొల్లు యేసు చెరుకూరి రాజు, నేదూరి వీరబాబు, వేమగిరి రవి, జల్లి చిన్నారావు, పడాల అచ్చారావు,ఇళ్ల గంగాధర్, బొండు సుధాకర్, పోతుల అప్పలరాజు, ఇసరపు సురేష్, నల్లాల మణికంఠ, వైభోగుల దుర్గాప్రసాద్,దంద్రు స్వామి,సైనం మోషే, బత్తిన అశోక్, వేమగిరి చిన్న, కొత్తపల్లి మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్‌కు గణిత చదరంతో శుభాకాంక్షలు

గండేపల్లి, మేజర్ న్యూస్ : ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మీడియా మేనేజర్ టి.గంగాధర్ గారి కుమారుడు భారత బాల భూషణ్ అవార్డు గ్రహీత బాల గణితావధాని తోటకూర సాయి వంశీ డిసెంబర్ 22 గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 వ జయంతి సందర్భంగా గణిత చదరంతో శుభాకాంక్షలు తెలిపారు. గణిత మేధావి రామానుజన్ 136 వ జయంతి పురస్కరించుకొని ఎటు కూడిన 136 వచ్చే విధంగా మాయా చదరం రూపొందించడం ద్వారా సాయి వంశీ గణితం పట్ల రామానుజన్ పట్ల తనకు గల అభిమానాన్ని చాటుకున్నారు. అడ్డు వరుసలు మొత్తం, నిలువు వరుసలు మొత్తం, కర్ణాల మొత్తం,ఒకే రంగులో ని అంకెల మొత్తం ఇలా పలు విధాలుగా ఎటు కూడిన ఆ సంఖ్యల మొత్తం 136 వచ్చే విధంగా గణిత చదరం తయారు చేయడం విశేషం. ఆదిత్యలో ఇంటర్ మీడియేట్ పూర్తి చేసిన వంశీ ప్రస్తుతం గాయత్రి విద్యా పరిషత్ విశాఖపట్నం నందు ఫైనల్ ఇయర్ మెకానికల్ ఇంజనీరింగ్ చదువుచున్నారు. జాతీయ పర్వదినాలలో, ప్రముఖుల పుట్టిన రోజు తదితర ప్రత్యేక రోజుల్లో ఈ విధంగా గణిత చదరాలను రూపొందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ తన గణిత అభిమానాన్ని చాటుతూ ఉంటాడు. సాయి వంశీకి పలువురు అభినందనలు తెలియజేశారు.

ఆదిత్యలో విజయవంతంగా ముగిసిన స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే

గండేపల్లి, మేజర్ న్యూస్ : భారతదేశం అంతటా స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే 36 గంటలపాటు నిర్విరామంగా జరిగిన కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా ప్రతిష్టాకరమైన 47 నోడల్ కేంద్రాలలో ఒకటిగా ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో 27 టీములు పాల్గొని వివిధ అంశాలపై నూతన ఆలోచనలతో రూపొందించిన ఆవిష్కరణలు విజ్ఞానదాయకంగా ఉన్నాయి అని డా. ఎం.శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ మరియు ఏ.ఐ.సి.టి.ఈ నిర్వహించిన ఈ దేశవ్యాప్త ఈవెంట్, వినూత్న సాంకేతిక పరిష్కారాలు ద్వారా వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి దేశవ్యాప్తంగా ఉన్న వినూత్నమైన ఆలోచనలు కలిగిన యువ ఇంజనీర్లు విజ్ఞానదాయక ఆలోచనలకు,ఆవిష్కరణలకు వేదికగా నిలిచిన ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన గ్రాండ్ ఫినాలేలో 27 జట్లు ఒక్కొక్కటి 5 సమస్య ప్రకటనలను పరిష్కరిస్తూ అందించిన నూతన ఆలోచనలు ఎంతో ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ సామర్థ్యంతో సృజనాత్మక పరిష్కారాలను కనుగొనడానికి వారి నైపుణ్యాలను వర్తింపజేయడం లక్ష్యంగా ది. 19-12-2023 ఉదయం 8-00 గంటల నుండి ది.20-12-2023 రాత్రి వరకు ఆద్యంతం నిర్విరామంగా 36 గంటల పాటు జరిగిన కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఐఐటి ఖరగ్ పూర్ ఐ.టి.వర్క్స్ ఆన్ లోకల్ టీమ్ కు లక్ష రూపాయలు, నైల్ గోగ్లే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలంగాణా, టీమ్‌కు లక్ష రూపాయలు, ద్రోణాచార్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ హర్యానా, బన్సీలాల్ రాంనాథ్ అగర్వాల్ చారిటబుల్ ట్రస్ట్ విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూణే కళాశాలలకు చెందిన టీములు సంయుక్త విజేతలు గా 50 వేలు చొప్పున లక్ష రూపాయలు అలాగే ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లక్నో టీమ్బన్సీలాల్ రాంనాథ్ అగర్వాల్ చారిటబుల్ ట్రస్ట్ విశ్వకర్మ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ పూణే కళాశాలలకు చెందిన టీములు సంయుక్త విజేతలు గా 50 వేలు చొప్పున లక్ష రూపాయల నగదు బహుమతులు అందించారు. .ఈ ముగింపు కార్యక్రమంలో ఎ. ఐ.సి.టి.ఇ ప్రతినిధులు "యుక్తి" అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, ఐ 4 సి కంపెనీ మేనేజర్. సౌరభ్ ఉబాలే, ప్రిన్సిపాల్ డా. ఎం.శ్రీనివాస రెడ్డి, డీన్. డా.ఎస్.రమాశ్రీ, డీన్. జె.డి.వెంకటేష్, కో.ఆర్డినేటర్ ఏ. లక్ష్మణరావు, విభాగాధిపతులు వివిధ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

44వ డివిజన్‌లో జనసేన ప్రజాచైతన్య పోరాటం యాత్ర

కాకినాడ, మేజర్ న్యూస్ : జనసేన పార్టీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ సూచనలతో డివిజన్ నాయకులు అగ్రహరపు సతీష్ మరియు గరగా శ్రీనివాసు ల ఆధ్వర్యంలో 44వ డివిజన్ శారదా దేవి గుడి ప్రాంతం దగ్గర ప్రజా చైతన్య పోరాటం యాత్ర జరిగినది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు ఆ ప్రాంతంలో తిరుగుతూ ప్రజా సమస్యలను వాకబు చేసారు. రావెల చక్రరావు అనే ఆయన తన పొలానికి సంబంధించి అనేక సమస్యలు ఈ ప్రభుత్వం పరిష్కరిచట్లేదన్నారు. రమణమ్మ అనే ఆమె ఒంటరి మహిళ పించను రాడంలేదనీ, రమ్య అనే నిరుద్యోగి ఉద్యోగం లేదని తమ సమస్యలను వాపోయారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఇవే కాకుండా నగర నడిబొడ్డులో ఉన్న ఈ డ్రైను సమస్యని పరిష్కరించట్లేదనీ తుఫాను వానలు వచ్చినప్పుడు ముంపుకు గురవ్వుతున్నామన్నారు. ఇదే కాక ఇక్కడ ఉన్న భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయనీ దీనికి శాశ్వత పరిష్కారం అవసరమన్నారు. స్మార్ట్ సిటి నిధులని ఉపయోగించి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికీ, అభివృద్ధికీ పాటుపడాలని డిమాండ్ చేసారు. ఒకనాడు భవన నిర్మాణ కార్మికులతో నిత్యం కళకళలాడుతూ ఉండే ఈ ప్రాంతం నేడు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన స్వార్థ కుతంత్రానికి ఇసుక లభ్యత కష్టమై కునారిల్లి చిన్నాభిన్నమైందనీ వీళ్ళ ఉసురు తప్పక తగులుతుందన్నారు. ఎన్నికలప్పుడు తప్ప ప్రజాప్రతినిధులు ఇక్కడ కనపడటంలేదని ప్రజలు తమ ఓటు వినియోగించుకుని తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిటి ఉపాధ్యక్షులు అడబాల సత్యన్నారాయణ, అగ్రహారపు సతీష్, గరగా శ్రీనివాసు ఆధ్వర్యంలో రామిరెడ్డి నగేష్, చిరంజీవి, రావిపాటి వెంకటేశ్వర రావు, బండి సుజాత, యేలేటి సోనీ ఫ్లోరెన్సు, బోడపాటి మరియ, సబ్బే దీప్తి, గంజా మంగ, దేవిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

రామరాజ్యాన్ని తలపిస్తున్న జగన్ పాలన

- వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మా వెంకటరెడ్డి

పెదపూడి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుందని, ప్రజలందరు సంతోషంగా ఉన్నారని వైస్ ఎంపీపీ ద్వారంపూడి పద్మా వెంకటరెడ్డి(చింతపండు) అన్నారు. పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా సీనియర్ నాయకులు చింతా దొరబాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 50 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ద్వారంపూడి వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డి పాలన ముందుకు సాగుతుందన్నారు. సీఎం జగన్ కు దైవ ఆశీస్సులతో పాటు ప్రజలు దీవెనలు అందించాలని కోరారు. జగన్ మోహన్‌రెడ్డికి భగవంతుడు సంపూర్ణ ఆరోగ్యం దీర్ఘాయుష్షును ఇవ్వాలని కోరుతున్నామన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ తులసి, సర్పంచి లంక మున్ని, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు కర్రి వెంకటపద్మావతి, వైఎస్సార్సీపీ నాయకులు, పంచాయతీ వార్డ్ సభ్యులు కర్రి రామసుబ్బారెడ్డి, సత్తి సుబ్బారెడ్డి పాల్గొన్నారు అలాగే మండలంలోని అన్ని గ్రామాల్లో జగన్ పుట్టినరోజు వేడుకలు వైఎస్సార్సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు వైభవంగా నిర్వహించారు.

ఆరోగ్యశ్రీకి రూ.25 లక్షల కేటాయింపు చారిత్రాత్మక నిర్ణయం

పెద్దాపురం, మేజర్ న్యూస్ : దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా వైద్యానికి రూ.25లక్షల వరకు ఇచ్చే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్‌రెడ్డి ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, వైస్‌ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ కనకాల మహాలక్ష్మీలు పేర్కొన్నారు. గురువారం పెద్దాపురంలో స్థానిక గౌరీకోనేరు సచివాలయం-2లో వైయస్సారఽ ఆరోగ్యశ్రీ పంపిణీ కార్యక్రమం మున్సిపల్ కమీషనర్ జె.సురేంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ సిఎం జగన్మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యం పట్ల తీసుకున్న శ్రద్ధ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం 25లక్షల వరకు పరిమితి పెంచుతూ జారీ చేసిన ఆరోగ్య శ్రీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డా.అనూషరాయ్, కౌన్సిలర్లు గోకేడ అప్పారావు, విడదాసరి నాగేంద్ర, కట్టా రాజాబాబు, త్సలికి సత్యభాస్కరరావు, మున్సిపల్ మేనేజర్ యు.జ్యోతిరాణి, సచివాల యాల కన్వీనర్ చింతా శ్రీనివాసరావు, సచివాలయం అడ్మిన్ భావనదీప్తి, సచివాలయ సిబ్బంది,వలంటీర్లు, పాల్గొన్నారు.

మూడు రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా

మార్చే అనుమతికి ఆదేశాలు ఇవ్వండి
- పంగా గీతా విశ్వనాథ్

కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ జిల్లాలో ముఖ్యమైన మూడు రాష్ట్ర రహదారులు 1.కాకినాడ టు అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం వయా కోటిపల్లి మీదుగా మరియు 2.కాకినాడ టు జొన్నాడ వయా రామచంద్రపురం మీదుగా మరియు 3.కాకినాడ టు తూర్పుగోదావరి జిల్లా వయా సామర్లకోట కెనాల్ రోడ్డులు,ఈమూడు రాష్ట్ర రహదారులు అత్యంతముఖ్యమైన పుణ్యక్షేత్రములు అయినా పంచారామక్షేత్రం, అష్టదశశక్తిపీఠం, గయాక్షేత్రం, దత్తక్షేత్రములను కలుపుతూ మరియు వర్తక వాణిజ్యపరంగా మూడు జిల్లాలను కలుపుతూ ప్రధానమైన ఈ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని గతంలో కేంద్ర రాష్ట్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గట్కారికి ప్రతిపాదనలు సమర్పించడం అయినది, ఈ ప్రతిపాదనలపై మంత్రి స్పందించి కేంద్ర రాష్ట్ర రహదారుల శాఖ సంబంధిత అధికారులకు ప్రతిపాదనలనకు సంబంధించి రిపోర్టు తయారు చేయవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ మర్యాదపూర్వకముగా కలిసిన సందర్భంగా కాకినాడ పార్లమెంట్ అభివృద్ధిపై చర్చించి ముఖ్యమైన ఈ రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే విధంగా ఆదేశాలు జారీ చేయాలని విన్నవించడం జరిగినది.

నూతన సబ్ కలెక్టర్ నేడు బాధ్యతలు స్వీకారం

రంపచోడవరం, మేజర్ న్యూస్ : రంపచోడ వరం నూతన సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరిం చనున్నారు. ఇప్పటివరకు రంపచోడవరం సబ్ కలెక్టర్‌గా పనిచేసిన శుభం బన్సల్ పదోన్నతిపై తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బదిలీ అయ్య

కె.ఉదయశ్రీకి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ,మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు కె.ఉదయశ్రీ సిద్ధాంత వ్యాసం "కండీషన్ మోనిటరింగ్ ఆఫ్ విసిఆర్ ఇంజన్ ఫర్ పెర్ఫార్మెన్స్, ఎమిషన్స్ అండ్ స్మోక్ బై యూజింగ్ బయోడీజిల్ అండ్ హైడ్రోజన్ గ్యాస్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది.

కె.ఉదయశ్రీ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె అలూమ్ని రిలేషన్స్ సెల్ స్పెషల్ ఆఫీసర్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మరియు విశాఖపట్నంలోని గీతం యూనివర్శిటీ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డా.బి.ఎస్.ఎన్.మూర్తి ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

రహదారికి ఇరువైపుల తీస్తున్న డ్రైనేజ్ మట్టిని విక్రయించడం అన్యాయం

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రాజవొమ్మంగి లో నూతనంగా నిర్మిస్తున్న జాతీయ రహదారికి ఇరువైపుల డ్రైనేజ్ పనుల నిమిత్తం ప్రొక్లేన్ తో తీస్తున్న మట్టిని ట్రాక్టర్ ఓనర్స్ తో కాంట్రాక్టర్లు కుమ్మక్కై బయటకు తోలి ట్రాక్టర్ ట్రక్కు మూడు నుండి 400 వరకు అలానే లారీ ఐదు నుండి 600 వరకు విక్రయిస్తున్నారని ఈ ప్రాంత గిరిజనులు ఆరోపిస్తున్నారు.

గ్రామంలోరోడ్డుకు ఇరువైపులా వేసే డ్రైనేజ్ ఎత్తుగా నిర్మించడం వల్ల డ్రైనేజీ లో నుంచి తీసే మట్టి అక్కడ పోస్తే డ్రైనేజ్ ను అనుకుని నివసిస్తున్న వారు డ్రైనేజ్ పై నుండి వెళ్లడం సులభతరం అయ్యేదని మట్టి బయట వ్యక్తులకు అమ్ముకోవడం వల్ల అక్కడ నివాసులు ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడిందని దీనిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి ఈ ప్రాంతగిరిజనులకు న్యాయం చేయవలసిందిగా కలింకోట కుమార్, రామరాజు తదితరులు కోరారు.

సీఎంకు ప్రజల హృదయాల్లో శాశ్వతస్థానం

కొవ్వూరు,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానం సంపాదించారని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. గురువారం హోంమంత్రి ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలను మంత్రి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత నేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించిన అనతంరం భారీ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. సభా ప్రాంగణమంతా జయ జయ ధ్వానాలతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా హోంమంత్రి తానేటి వనిత మాట్లాడుతూ.. నవరత్నాల సృష్టికర్త, సంక్షేమ సారథి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనతో రాష్ట్రంలో స్వర్ణ యుగం వచ్చిందన్నారు. జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వల్ల ప్రతి ఒక్కరికీ మేలు జరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వైద్య రంగాల్లో కీలక సంస్కరణలు తీసుకొచ్చి జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. నాడు-నేడు

కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులను నభూతో నభవిష్యత్ అన్నవిధంగా తీర్చిదిద్ది అభివృద్ధి చేశారని తెలిపారు. పేదరికాన్ని నిర్మూలించడానికి విద్య ఒక ఆయుధంగా భావించి అమ్మ ఒడి, విద్యాకానుక, గోరుముద్ద, విద్యా దీవెన, వసతి దీవెన వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేసి రాష్ట్రంలో 12 శాతం నుంచి 6 శాతానికి పేదరికాన్ని తగ్గించారని తెలిపారు. అలాగే వైద్యరంగంలో తండ్రి వైఎస్సార్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి ఆరోగ్య సేవలను పెంచడమే కాకుండా.. ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షలకు పెంచిన ఘనత జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అప్పుల భారం ఉన్నా, కరోనా విపత్తుతో అధిక భారం పడినా వెనుకంజ వేయకుండా ప్రతి హామీని నెరవేర్చారాన్నారు. అలాగే మహిళా సాధికారిక కోసం వైఎస్ఆర్ ఆసరా, చేయూత, కాపునేస్తం, ఈ బీసీ నేస్తం వంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. రాష్ట్రంలో 32 లక్షల మహిళలకు పుట్టింటి కానుకగా ఇంటి స్థలం, ఇల్లు ఇచ్చామన్నారు. పేదల కోసం ఆలోచించే వై.ఎస్. జగన్ కు ప్రజల ఆశీస్సులు, దేవుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని.. ఆయురారోగ్యాలతో చిరకాలం సీఎంగా ఉండాలని హోంమంత్రి తానేటి వనిత ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

10వ రోజుకు చేరిన అంగన్వాడీ ఆందోళన

రంపచోడవరం,మేజర్ న్యూస్ : రంపచోడవరం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్వాడీలు చేస్తున్న రాష్ట్ర వ్యాప్త సమ్మె 10వరోజుకు చేరింది. గురువారం అంగన్వాడీ సమ్మె శిబిరానికి అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు, సీఐటీయూ నాయకురాలు జి.బేబీరాణి హాజరై సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను చర్చలకు పిలిచి ఏ ఒక్క డిమాండ్ పరిష్కారం చెయ్యలేదని, అందువల్లే రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళన బాట పట్టారన్నారు. అంగన్వాడీలకు కనీస వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీ ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్వాడీల సమస్యలు సానుకూలంగా పరిష్కారం చెయ్యాలని, లేని పక్షంలో అంగన్వాడీల పోరాటం మరింత పెద్ద ఎత్తున చేపడతామని ఆమె ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఇ.చంద్రావతి, జిల్లా యూనియన్ నాయకురాలు పద్మ, సీఐటీయూ నాయకుడు షేక్ బాజీ, మిడ్ మిల్స్ సంఘం నాయకులు అంగన్వాడీలకు మద్దతు తెలియజేసారు.

సీ.ఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉపాధ్యాయులు

రామచంద్రపురం,మేజర్‌న్యూస్ : 1998 బ్యాచ్‌కి చెందిన ఎమ్.టి.ఎస్. ఉపాధ్యాయులు స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల దివంగత వై.ఎస్.ఆర్. విగ్రహం వద్ద ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. తమకు ఉద్యోగ అవకాశం కల్పించిన సి.ఎం. జగన్‌మోహన్‌రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ఉపాధ్యాయులు దీవెనలు అందజేశారు. 23వ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంటూరు గ్రామ సర్పంచ్ వి.వెంకట్‌రావు, ఉపాధ్యాయ సంఘ నాయకులు కోటిపల్లి రాంబాబు, పిండిప్రోలు సుబ్బారావు, ఎన్.అనిల్ కుమార్, ఎన్.వెంకట రంగం,ఎస్.బ్రహం, టి.వి.వి.సత్యనారాయణ, వి.మురళీ, ఎస్.సత్యనారాయణ, బి.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తాం..

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అంగన్‌వాడీలకు ఉన్న వారసత్వ పటిమతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి కె వెంకటలక్ష్మి హెచ్చరించారు., అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 10వ రోజుకు స్థానిక ఆర్‌అండ్బి అతిథి గృహం ఎదురుగా ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని మండల యూటీఎఫ్,సిఐటియు డివైఎఫ్ఐ నాయకులు చేరుకొని వారి సమ్మెకు మద్దతు తెలుపుతూ, గురువారం అంగన్వాడీల రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు,.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా నాయకులు, సిఐటియు, డివైఎఫ్ఐ మండల నాయకులు, యూ మనోహర్, బొజ్జయ్య,పి రామరాజు, టి శ్రీను లు మాట్లాడుతూ, మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా నాలుగు వేల మంది అంగన్‌వాడీలు సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి పలు రూపాల్లో వినతిపత్రాలు అందించారన్నారు., ప్రభుత్వం స్పందించ పోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు,.అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని,డిమాండ్ చేశారు,.అంగన్‌వాడీల ఉద్యమానికి తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు.అనంతరం అంగన్వాడీలు

కార్మికుల పాటలకు లయబద్ధంగా నృత్యాలు చేశారు. గ్రామస్తులు ఆశక్తిగా తిలకించారు, వారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎల్ సత్యవతి, నూకరత్నం,కె లక్ష్మి,చిన్నమ్మలు,రమణి, రమణ,రత్నం,రాజేశ్వరి, మంగ,రాధ పెద్ద సంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా ప్రభుత్వం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా పనిచేస్తుందని ఆప్కాస్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కనుమూరి శ్రీనివాసరాజు, ఎంపీడీవో నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరణలో భాగంగా మండల కేంద్రం ఆత్రేయపురంలో జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ ఇంటికీ డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో ప్రభుత్వం ఏఏ పథకాలు అమలు చేసిందో ప్రజలకు తెలియజేసారు.ఒకవేళ అర్హతఉండి ఎవరికైనా పథకాలు అందక పోతే వారికి అందే ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని, అర్హులైన అందరికీ పథకాల ఫలితాలను అందిస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలని అన్నారు. కార్యదర్శి కె.కృష్ణ, సమీర్ వల్లీ, గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజలు, గృహసారధులు పాల్గొన్నారు.

మండల కాంగ్రెస్ అధ్యక్షుడుగా నెల్లి వెంకటరమణ

అంబాజీపేట, మేజర్ న్యూస్ : గంగలకుర్రు గ్రామానికి చెందిన నెల్లి వెంకటరమణను మూడవ సారి నియమించిన కాంగ్రెస్ అధిష్టానం. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యాలయంలో జంగా గౌతమ్, కామన ప్రభాకర్ రావు చేతులు మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. తనను నియమించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల గిడుగు రుద్రరాజు కృతజ్ఞతలుకు తెలియజేసారు. తన నియామకానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్‌రావు లకు వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేసారు. 2014 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా అంబాజీపేట మండల్ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమించారని, పార్టీ అభివృద్ధికి నిబద్ధతగా, అంకితభావంతో పనిచేయడంతో అవకాశం ఇచ్చారని, మరింతగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రమణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీలు మహమ్మద్ ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ, పి.గన్నవరం

నియోజకవర్గానికి సమన్వయ కమిటీ కన్వీనర్ ఒంటెద్దు వెంకన్న నాయుడు (బాబీ), ములపర్తి మెహన్‌రావు, డిసిసి జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఇస్మాయిల్, మండల ప్రధాన కార్యదర్శి ఆదుర్తి నారాయణమూర్తి, కొల్లి సరోజని, అబిబి, నేలపూడి సుందర్‌రావు,నెల్లి నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

బిజెపి రాష్ట్ర నాయకుని సమక్షంలో చేరికలు

కూనవరం, మేజర్ న్యూస్ : మండల ప్రధాన కేంద్రం నందు, పంబి ముతుంజయరాజు , పంబి భూపేష్ , టేకుల బోరు గ్రామ, గంజి అంకాలు, దేశంలో ప్రధాని నరేంద్ర మోడి పాలన కు ఆకర్షితులై దేశానికి సంస్మేమం అబిరుద్ధి, దేశానికి సమర్థ పరిపాలకులు, నరేంద్రుడు అని నమ్మి వారి సారథ్యంలో అన్ని వర్గాలకు సముచిత న్యాయం జరుతున్నదని, కిస్ట సమయంలో దేశాన్ని ముందుకు నడిపి , దేశ భద్రత, ఆహార భద్రత, ఆర్థిక పరంగా, భారత్ ని ప్రపంచం మొత్తం మనవైపు చూచే విదంగా పాలన కు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ, కిషాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి పాయం వెంకయ్య, గారి నేతృత్వంలో బిజేపి పార్టీ లో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంనకు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ప్రసాద్, జిల్లా కిశాన్ మోర్చా జిల్లాప్రధాన కార్య దర్శి నోముల సత్యనారయణ, జిల్లా గిరిజన జిల్లాకార్యదర్శి రమేశ్, మండల నాయకులు, లంబు సురేష్,విఆర్ పురం మండల ప్రెసిడెంట్, ముత్యాల రాంబాబు గారు, మండల అధ్యక్షుడు సొడీ బుచ్చిరాజు, పాల్గోని వారిని అభినందించటం జరిగింది.

ఘనంగా సీఎం జగన్మోహన్ రెడ్డి 51వ పుట్టినరోజు వేడుకలు

ఆగిరిపల్లి మేజర్ న్యూస్: జనరంజక పాలకుడా,ప్రజా సంక్షేమ రూపకర్త నిండు నూరేళ్ళు వర్ధిల్లుఅంటూ ఆగిరిపల్లి మండల వైసీపీ నాయకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 51 వ పుట్టినరోజు వేడుకలను స్థానిక బస్టాండ్ ఆవరణలో గురువారం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించు కున్న ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ప్రజల ఆశీస్సుల తో మళ్ళీ మళ్ళీ నువ్వే కావాలని పేర్కొన్నారు.నిరుపేద కుటుంబాలకు అన్న గా , తమ్ముడు గా, కొడుకు గా, మనవుడి గా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జన నేత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ పల్లగాని నరసింహారావు, జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, జడ్పిటిసి పిన్ని బోయిన వీరబాబు, ఎంపీపీ గోళ్ళ అనూష ఇస్సాకు, సీతారాంపురం, కల్లటూరు, సురవరం గ్రామ సర్పంచులు అత్తి మురళీమోహన్రావు, రాఘవరపు సురేష్,గరికపాటి వెంకటేశ్వర రావు, మండల జె సి ఎస్ కన్వీనర్ నండూరి భాస్కర్ ప్రసాద్, షేక్ నాగుల్ మీరా, చిమట శ్రీనివాసరావు, మల్లంపల్లి రవి శేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ వాకసకేశ్వర రావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న పాల వెలువపై సమీక్ష సమావేశం

రౌతులపూడి, మేజర్ న్యూస్ : జగనన్న పాల వెల్లువ పికెసిసి బుణాలు విభాగం ప్రత్యేక అధికారి సంయుక్త సంచాలకులు పశు సంవర్ధక శాఖ డాక్టర్.సూర్యప్రకాశరావు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి,పశుసంవర్ధక శాఖ సిబ్బంది మరియు వెలుగు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.జగనన్న పాల వెల్లువలో పాలు పోసే ప్రతీ మహిళ పాడి రైతుకు (షార్ట్ టర్మ్)పెట్టుబడి బుణాలు 35000/- మరియు లాంగ్ టర్మ్ ఒక లక్ష రూపాయలు బుణం పాలు పోసే అముల్ మహిళ పాడి రైతులకు ఇప్పించాలన్నారు.ఇప్పటి వరకు 96 పెట్టుబడి బుణాలు ఇప్పించినప్పటికి లాంగ్ టర్మ్ బుణాలు విషయములో మండలం వెనక బడి ఉందని దానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు.జనవరి నెల మొదటి వారంలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

ఎస్సీ ,బీసీలే అధికార పార్టీకి బుద్ధి చెబుతారు

తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్:తాడేపల్లిగూడెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వలవల బాబ్జీ విలేకరులు సమావేశం లో యువగళం పాదయాత్ర ముగింపు సభతో నభూతో నభవిష్యతి అన్న రీతిలో జరిగిందని సభ విశేషాలు వెల్లడించారు. చంద్రబాబు, పవన్ ప్రసంగాలు ఆసక్తిని రేకెతిస్తే లోకేష్ పరిణితి చెందిన నాయకునిగా చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. విమర్శలు లేకుండా ఎంతో బాగా జరిగింది. ఎన్నికల కోసం జగన్ ట్రిక్కులు చేస్తున్నారు అవేమీ ఇకపై సాగవు. ఇక్కడి నుంచి అక్కడికి ఎమ్మల్యే లను మార్పులు చేసి తరలిస్తున్నారు. సత్తు రూపాయి ఎక్కడ వేసిన మారదు అలాగే ఎక్కడికి మార్చినా వారికి విలువ ఉండదు. జగన్ కుఇప్పటి వరకూ విజయాలను ప్రజలు అందించారు. రాబోయే రోజుల్లో ప్రతీ చోటా అపజయం మూట కట్టుకునే రోజు దగ్గర లో ఉంది. దానికి కూడా సిద్ధంగా ఉండాలని హితవు పలికారు. పవన్ ప్రసంగం చాలా సింపుల్ గా ఆకట్టుకునే విధంగా ఉంది. విజువల్స్ చూపిస్తూ లోకేష్ ప్రసంగ చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. జగన్ అక్రమాలు గురుంచి లోకేష్ స్వయంగా చూపించారు. లోకేష్ పాదయాత్ర తెలుగుదేశం పార్టీకి రాజకీయంగా చాలా మైలేజ్ లభించింది. అచ్చెం నాయుడు నాలుగు రోజులు ముందుగా నే సభకు వెళ్లి ఆన్నీ ఏర్పాట్లు సవ్యంగా చేశారు. జనసేన, తెలుగుదేశం పొత్తు చారిత్రాత్మక మయ్యిందని ఇద్దరు అధ్యక్షులు ఒకే మాట అనడం చాలా ఆనందాన్నిచ్చిందన్నారు.జగన్ పాలన లో విధ్వంసం తప్ప వేరేది లేదు. సాండ్, లిక్కర్, మెయిన్స్ అన్నీ దోపిడీకి గురయ్యాయి. దళితుల్ని దారుణంగా హత్యకు చేసి వారిని ఇబ్బందులు పెట్టి దారుణంగా మోసం చేసారు వాళ్ళు మీకు సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎస్సీలు, బీసీలు అన్ని వర్గాలు మీకు తగిన్ బుద్ధి చెబుతారు. 40 వేలు పైచీలుకు మెజారిటీతో తాడేపల్లిగూడెంలో ఇక్కడ అభ్యర్థిని గెలిపించి కానుకగా ఇస్తాం అన్నారు. తెలుగుదేశం పార్టీకి అన్ని వర్గాలు మద్దతు ఇస్తున్నాయి. ఇక్కడ మంత్రి కుమారుడు రాత్రి 10 దాటాక మతి స్థిమితం తప్పి పోతుంది. మాకు కార్యకర్తలు మిగిలిన అందరి మద్దతు ఉంది మరివాళ్లకు ఎవరు మద్దతు ఉంటారో చూడండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

సి.శ్రీనివాస్‌కి జెఎన్టీయుకె పిహెచ్‌డి

కాకినాడ,మేజర్‌న్యూస్ : నిపుణుల బృందం సిఫార్సు మేరకు సి.శ్రీనివాస్ సిద్ధాంత వ్యాసం "ఏహెచ్‌పి బేస్డ్ ఎవిడెన్స్ గ్రాఫ్ అనాలిసిస్ ఫర్ నెట్‌వర్క్ ఫోరెన్సిక్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్ (సిఎస్ఈ) విభాగంలో లభించినది. సి.శ్రీనివాస్ తన సిద్ధాంత వ్యాసాన్ని విశాఖపట్నం ఆంధ్రా యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.ఎస్.అవధాని మరియు విశాఖపట్నంలోని గాయత్రీ విద్యా పరిషత్ (జివిపి) కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డా.పి.ప్రపూర్ణ రోజా ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

విద్యాసంస్కరణలు వినియోగించుకోవాలి .. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు

భీమడోలు,మేజర్‌న్యూస్ : రాష్ట్రానికి చెందిన పేద విద్యార్థి సైతం అంతర్జాతీయ స్థాయిలో తన ప్రతిభను చాటుకునేందుకు,మన రాష్ట్ర విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉత్తమ ఉత్తమ విద్యార్థులుగా గుర్తింపు పొందేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యాసంస్కరణలను సద్వినియోగం చేసుకోవాలని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు కోరారు. భీమడోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా భీమడోలు మండల పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 33 వేల రూపాయల విలువ గల ట్యాబ్, బైజుస్ సంస్థ కు చెందిన సబ్జెక్ట్ మెటీరియల్ కంటెంట్లను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు ప్రస్తుత సంవత్సరం ప్రస్తుత విద్యా సంవత్సరం మండలానికి విడుదల కావలసిన 647 ట్యాబ్ ల్లో తొలి విడతగా మంజూరైన 290 ట్యాబ్ లను పంపిణీ చేశారు . గత సంవత్సరం భీమడోలు హై స్కూల్ కు చెందిన 235 మంది విద్యార్థులకు , 27 మంది సబ్జెక్ట్ టీచర్లకు ట్యాబ్ లు అందజేసిన విషయాన్ని గుర్తు చేశారు. దాని ద్వారా కలిగిన ప్రయోజనాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న ట్యాబ్ లు విద్యార్థులకు ట్యూటర్ మాదిరిగా సహకరిస్తాయని తెలిపారు . విద్యా సంస్కరణలో భాగంగా ఒకటి నుంచి 3వ తరగతి ఆ తర్వాత వివిధ తరగతులకు అవసరమైన సమాచారాన్ని వివిధ రూపాల్లో అందించే ఏర్పాటు లను ప్రభుత్వం చేసిందన్నారు.

నేడు విద్యుత్ ఛార్జీల భారంపై బిజెపి ధర్నా

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ తాడేపల్లిగూడెం నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట భీమశంకర్ రావు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీ దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు నిర్వహించే "రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై ధర్నా" నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. స్థానిక ధన రెసిడెన్సీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 9.00గంటల నుండి 12.30వరకు తాడేపల్లిగూడెం పట్టణంలో తాలూకా ఆఫీస్ సెంటర్ లో ధర్నా నిర్వహిస్తున్నమని ఈ కార్యక్రమానికి అసెంబ్లీ కో కన్వీనర్ రామగాని భాస్కర్ సత్యనారాయణ, బిజెపి పట్టణ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి , పట్టణ ప్రధాన కార్యదర్శి పాటే నాగేశ్వరావు, ఉపాధ్యక్షులు చెరుకూరి గంగాధరం, జిల్లా కార్యదర్శి నారాయణ ఓబిసి నాయకులు మారిశెట్టి నరసింహమూర్తి పలువురు నాయకులు పాల్గొన్నారు